


## శాఖంబరి దేవిగా అమ్మవారు

మిర్యాలగూడ, జూలై 24 ప్రభాతవార్త: మిర్యాలగూడ మండలం అవంతీపురంలోని జ్ఞాన సరస్వతి దేవాలయంలో అషాడమాస ప్రత్యేక పూజలు నిర్వహించారు.బుధవారం అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో శాఖంబరిదేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం అమ్మవారిని పల్లకిలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్, డాక్టర్ త్రిపురనేని శరత్‌బాబు, రామకోటేశ్వరరావు, సత్యనారాయణ, జయశంకర్, రాంప్రసాద్, అలయాల పూజారులు పరుశురాం, రాధాకృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 25, జులై 2024 | 16 పేజీలు






# పాఠశాలలు శుభ్రం చేసేదెవరు..?

భువనగిరి, ప్రభాతవార్త : ప్రభుత్వం ఒకవైపు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రత్యేక దృష్టిసారిస్తున్నా క్షేత్రస్థాయిలో పాఠశాలలను శుభ్రం చేసే నాధుడే లేకపోవడంతో మరుగుదొడ్లను కడిగే వారే దిక్కుమొక్కు లేకుండా పోయారు. ఏ ప్రభుత్వ పాఠశాలలో చూసినా విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన విద్యార్థులే జాడి పట్టి పాఠశాలలను శుభ్రం చేసుకుంటున్న పరిస్థితి యాదాద్రి జిల్లాలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.


2 లో..


## మల్లేపల్లిలో జడ్పీసీఈవో పర్యటన



కొండమల్లేపల్లి, జూలై 24 ప్రభాతవార్త: నల్లగొండ జిల్లా జడ్పీసీఈవో ప్రేమ్‌కరణ్ రెడ్డి, జిల్లా డీఈవో భిక్షపతి బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను పరిశీలించారు. పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదలు నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రేమ్‌కరణ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో కొండమల్లేపల్లిలో 1200మంది విద్యార్థులు గల జడ్పీ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేస్తున్నందుకు జిల్లా కలెక్టర్ల ఆదేశాల మేరకు సందర్శిస్తున్నామని తెలిపారు. లైబ్రరీ ఏర్పాటు చేస్తామని విద్యార్థులకు తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్, గర్భిణీలకు సంబంధించిన ఆపరేషన్ మెటీరియల్‌ను పరిశీలించి ఓపీ సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాంరెడ్డి, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, డా.ఉషారాణి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దూదిపాల శ్రీధర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ మంగ్యానాయక్, రమేష్‌బాబు పాల్గొన్నారు.


2వ పేజీలో...




## మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ఓపి సేవలు పెంచాలి

ప్రభాతవార్త, సూర్యాపేట: సూర్యాపేటలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో సూపరిటీడెంట్, విభాగాధిపతులు, బోధన సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.

# కార్మికుల సమస్యలను గాలికి వదిలేస్తున్న అధికారులు

### పొంచి ఉన్న అంటు వ్యాధుల ప్రమాదాలు

### దిన ప్రాణగండం నడుమ విధులు నిర్వహణ

ఆలేరు ప్రభాతవార్త: నిత్యం సమస్యల సుడిగుండం నడుమ విధులు నిర్వహిస్తున్న ఆలేరు మునిసిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలను గాలికి వదిలేస్తున్నారు. నిత్యం ఆలేరు మున్సిపల్ 12వ వార్డులలో గాను, జనాభా 22,730 గాను ఆలేరు పట్టణాన్ని తుడిపేస్తున్న అపరిశుద్ధ వ్యర్థ పదార్థాలు నిత్యం ప్రాణగండం నడుమ విధులు నిర్వహిస్తున్న కార్మికులకు కనీసం సౌకర్యాలు కల్పించడానికి మున్సిపల్ అధికారులకు చేతులు రావడం లేదు.





2 లో..

# పాఠశాలలు శుభ్రం చేసేదెవరు..?

మొదటి పేజీ తరువాయి...



జిల్లా పరిధిలో ఇటీవల అమ్మఆదర్శ, మన ఊరు మన బడి స్కీం కింద కోట్లాది రూపాయలు పాఠశాలల అభివృద్ధికి నిధులు విడుదల చేశారు. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారుల అలసత్వం, విధాన పరమైన నిర్ణయాల పట్ల క్షేత్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. పాఠశాల విద్యార్థులకు మౌళిక సదుపాయాల కల్పన నిమిత్తం కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్నా క్షేత్రస్థాయిలో స్కూల్‌లను శుభ్రం చేసే నాథుడే లేకపోవడంతో విద్యార్థులే పాఠశాల ఆవరణతో పాటు తరగతి గదులను వంతుల వారీగా ఊడ్చుకోవాల్సిన దుస్థితి కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. యాదాద్రి జిల్లాలో 481 ప్రాథమిక, 68 యూపీఎస్, 163 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. గతంలో పాఠశాలలను శుభ్రం చేయడానికి 2017 మే 30న ఆర్సీ నెంబర్ 2191 ఉత్తర్వుల ద్వారా స్కావెంజర్ల నియామకానికి ఉత్తర్వులు జారీ చేశారు. 40 మంది విద్యార్థుల లోపు ఉన్న పాఠశాలలో స్కావెంజర్‌కు నెలకు రూ.2వేలు చొప్పున, ఆ పైన విద్యార్థులు ఉన్న పాఠశాలకు నెలకు రూ.2500ల చొప్పున గౌరవ వేతనం చెల్లింపులు జరిగేవి. ఇటీవల ఆ ప్రక్రియను నిలుపుదల చేయడంతో ప్రభుత్వ పాఠశాలలను మరుగుదొడ్లను శుభ్రం చేయకపోవడమే కాకుండా పాఠశాల ఆవరణను, తరగతి గదులను శుభ్రం చేసే నాథుడే లేకపోవడంతో విద్యార్థులే శుభ్రం చేసుకుంటున్నారు. ప్రధానంగా గుండాల, మోత్కూరు, అడ్డగూడూరు, మోటకొండూర్, ఆలేరు, ఆత్మకూరు(ఎం) తదితర మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో స్వీపర్లు లేకపోవడంతో పాఠశాలలోని ఆవరణలు అపరిశుభ్రంగా నెలకొంటున్నాయి. గుండాల మండలంలోని మరిపెడగ యూపీఎస్ పాఠశాల ఆవరణలో అడుగు తీసి అడుగు వేయలేనంత అధ్వానంగా బురద పొలాన్ని తలిపిస్తున్నా, పిచ్చిమొక్కలతో నిండిపోయిన పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు. ఇదే పరిస్థితి అనేక పాఠశాలల్లో నెలకొన్నాయి. ప్రభుత్వం ఏటా విద్యార్థుల మౌళిక సదుపాయాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా కనీసం పాఠశాలలను శుభ్రం చేయడానికి స్వీపర్లను నియమించకపోతుండడంతో విద్యార్థులే శుభ్రం చేసుకుంటున్నారు. పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాల్సిన విద్యార్థులకు మెరుగైన వసతుల నడుమ విద్యాబోధన సాగాల్సిన పాఠశాల ఆవరణలో కనీసం తరగతి గదులను ఊడ్చే దిక్కుమొక్కు లేకుండా పోవడంతో వంతుల వారీగా బలపం, పెన్నులు పట్టి రాయాల్సిన చిట్టి చేతులతో జాడికట్ట పట్టి తరగతి గదులు ఊడ్చుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలోని మౌళిక సమస్యల వివరాలను నివేదికల రూపంలో ప్రభుత్వానికి నివేదించి పాఠశాలలో స్కావెంజర్లను నియమించేందుకు ఏ మేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే.



# కార్మికుల సమస్యలను గాలికి వదిలేస్తున్న అధికారులు

మొదటి పేజీ తరువాయి...

నిత్యం ఆలేరు మున్సిపల్ 12వ వార్డులలో గాను, జనాభా 22,730 గాను ఆలేరు పట్టణాన్ని తుడిపేస్తున్న అపరిశుద్ధ వ్యర్థ పదార్థాలు నిత్యం ప్రాణగడం నడుమ విధులు నిర్వహిస్తున్న కార్మికులకు కనీసం సౌకర్యాలు కల్పించడానికి మున్సిపల్ అధికారులకు చేతులు రావడం లేదు. తెల్లవారు జామున ఉదయం 5 గంటలకు లేచి దుర్గంధం వెదజల్లే మురికి కాలువలను అపరిచిత వ్యర్థ పదార్థాలు ప్రాణాలను లెక్క చేయకుండా వ్యరవ్థ పదార్థాలను తొలగిస్తూ సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు పట్టణాన్ని శుభ్రం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా వార్డులాలను శుభ్రం చేసే కార్మికులకు కనీసం గ్లౌజులు, సబ్బులు, నూనె, బెల్లం, సేఫ్టి కిట్స్ మాస్కులు, పరికరాలతో పాటు, యూనిఫామ్‌లు ఇవ్వకపోవడంతో కార్మికులు నరకయాతనను అనుభవిస్తున్నారు. ఎప్పుడు ఏ అంటువ్యాధిలు కబళిస్తాయోనని కార్మికులు కొట్టుమిట్టాడుతున్న వారి రక్షణకు ప్రత్యమాయ చర్యలు తీసుకోవాలని అధికారులు దృష్టి సారించలేదు అన్న ఆరోపణ బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి




నియోజకవర్గానికి ప్రధాన కేంద్రమైన ఆలేరు మున్సిపాలిటీలోని కార్మికులకు కరువైన రక్షణపై ఏ మేరకు రక్షణ కల్పిస్తారో వేచిచూడాల్సి ఉంది.

# యువతకు మార్గనిర్దేశకులు కేటీఆర్

## మాజీ జడ్పీటిసి తరాల బలరామ్

**కట్టంగూర్, జూలై 24 ప్రభాతవార్త**

తెలంగాణ ఐటీకి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటూ యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న కేటీఆర్ చిరకాలం ప్రజాసేవలో సేవ కొనసాగాలని కట్టంగూర్ మాజీ జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పురస్కరించుకొని కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా బలరామ్ మాట్లాడుతూ ప్రజలందరి ఆశీర్వాదంతో కేటీఆర్ నిండ నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు ఉన్నతస్థాయి ఉద్యోగాన్ని వదిలి, రాష్ట్ర రాజకీయాల్లో అడుగు వేసి ప్రజలసంక్షేమం కోసం జీవితాన్ని త్యాగం చేస్తున్న గొప్ప నాయకుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఐటి హబ్‌గా మార్చి వేలాది మంది యువతకు ఉద్యోగాలు అవకాశాలు కల్పించిన ఘనత కెటిఆర్‌దేనన్నారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ పోగుల నర్సింహ, మాజీ సర్పంచులు దాసరి సంజయ్, పనస సైదులు, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ జానిపాష, మండల నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్, వడ్డె సైదిరెడ్డి(ఎసి), నోముల వెంకటేశ్వర్లు, పోగుల నరి స్ంహ, మంగదుడ్ల వెంకన్న, జీడిపెల్లి ఉపేందర్‌రెడ్డి, అంతటి శ్రీను, రెడ్డిపల్లి మనోహర్, శ్రీపాద రామకృష్ణ, పోతరాజు నగేష్, యర్కల శ్రీనివాస్‌గౌడ్, యర్కల మల్లేష్‌గౌడ్, పోగుల సాయికుమార్, అంతటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన వైద్య సేవలు అందించాలి

మొదటి పేజీ తరువాయి...



బుధవారం కలెక్టర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో సూపరిటీడెంట్, విభాగాధిపతులు, బోధన సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హాస్పిటల్‌లో అన్ని విభాగాల సిబ్బంది విరవాలు అలాగే ఓపి, ఐపి సేవలు, మెడికల్ స్టోర్ వివరాలు, శానిటేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్‌లో ఏమైనా సమస్యలు ఉంటే తమకి తెలియజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో ఇంచార్జి సూపర్‌టిడెంట్ డాక్టర్ శ్రీకాంత్ భత్, నోడల్ అధికారి డాక్టర్ నరసింహ, రెసిడెన్సీయల్ మెడికల్ అధికారి డాక్టర్ జనార్ధన్, విభాగాధిపతులు, బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఊట్కూరి పాపయ్య మృతికి చిరుమర్తి సంతాపం



**కట్టంగూర్, జూలై 24,ప్రభాతవార్త**

మండలంలోని మునుకుంట్లకు చెందిన ఊట్కూరి పాపయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో బుధవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సంతాపం వ్యక్తం చేశారు. పాపయ్య మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించి కుటుంసభ్యులను ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి వెంట మాజీ జడ్పీటిసి తరాల బలరామ్, మాజీ వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, వల్లపు రమేష్ తదితరులు ఉన్నారు.


# ఇటుకబట్టీల యాజమాన్యంపై చర్య తీసుకోవాలి

**కట్టంగూర్, జూలై 24,ప్రభాతవార్త**

ఇష్టానుసారంగా, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ, ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బియస్‌పి జిల్లా నాయకులు కత్తుల కాన్షీరామ్ మాట్లాడుతూ యాజమాన్యాలు కూలీలకు సరైన మౌలిక వసతులు కల్పించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, దీంతో విషపురుగుల కాటుకు గురై ఓరిస్సాకు చెందిన వలస కూలి మృతిచెందాడన్నారు. మృతుని కుటుంబానికి యాజమాన్యం తక్షణమే రూ.15లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ముస్కు రవీందర్, లింగస్వామి, చింటు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**హాలియా, ప్రభాతవార్త. జూలై 24:**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బుధవారం హాలియాలోని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్ కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, జటావత్ రవినాయక్, పిడిగం నాగయ్య, వడ్డే సతీష్‌రెడ్డి, నల్లగొండ సుధాకర్, ఏడుకొండలు, ఉర్లగొండ వెంకటయ్య, చాపల సైదులు, సురభి రాంబాబు, పొదిల శ్రీను, అవుల సైదులు, సైదాచారి, గార్లపాటి ఎల్లయ్య, పెరుమాళ్ల రాంబాబు, మహేష్, చింటు, మారుపాక మధు, గుండెబోయిన భాస్కర్, కోట్ల ప్రణ్, బొమ్మ శివ తదితరులు పాల్గొన్నారు.



**ఉద్యమకారుల అధ్వర్యంలో:** కేటీఅర్ జన్మదిన వేడుకలను హాలియాలోని బస్టాండ్ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బుధవారం తెలంగాణ ఉద్యమకారుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉద్యమకారులంతా కలిసి కేక్‌ను కట్ చేసి కేటీఅర్‌కు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా మున్సిపాల్ కౌన్సిలర్ల అధ్యక్షులు వడ్డే సతీష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్‌రెడ్డి, దొరేపల్లి వెంకటేశ్వర్లు, బందిలి పెదసైదులు, బండి రమేష్, మద్దిమడుగుమార్క్, షేక్ హుస్సేన్, రావులపాటి ఎల్లయ్య, పెరుమాళ్ల రాంబాబు, నారిమళ్ల శివ, జానీ, పేర్ల సైదులు, బెజవాడ కృష్ణ, సితిరాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల సేవలు ప్రశంసనీయం

**హాలియా, ప్రభాతవార్త. జులై 24:**

విద్యార్థులను తీర్చిదిద్దడంలో పాఠశాలలో పని చేసిన ఉపాధ్యాయుల సేవలు ప్రశంసనీయమని సెక్టోరల్ అఫీసర్ రమావత్ రామచంద్రయ్య, యాచారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిలిగిరి నాగిరెడ్డిలు అన్నారు. బుధవారం అనుముల మండలం యాచారం కాంప్లెక్స్ నుండి పదోన్నతలు, బదిలీలలో వివిధ మండలాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు అత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పూర్వ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ముచ్చర్ల శ్రీనయ్య, ప్రమోషన్ పొందిన వారు హమీద్ అలీ, సురేందర్, జ్యోతిబాల, టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేవం,



తపస్ రాష్ట్ర బాధ్యులు గుర్రం ప్రభాకర్‌రెడ్డి, జ్యోతి, మదర్ హుస్సేన్, కట్ట మధుసూదన్, కొల్లు జీతేందర్‌రెడ్డి, మద్దెల ప్రసాద్, బొగ్గరపు రమేష్, కంచర్ల నరేష్, డి.సత్యవతి, సంధ్యారాణి, నర్సింహారెడ్డి, రజియాబేగం, లలిత మోహన్, శివప్రసాద్, సైదులు, ముస్తాఫా, తదితరులు పాల్గొన్నారు.

## హాలియా అర్‌టీసీ బస్టాండ్‌ను పరిశీలించిన అర్ఎం, డీఏం

**హాలియా, ప్రభాతవార్త. జులై 24:**



హాలియా మున్సిపాలిటీలోని అర్‌టీసీ బస్టాండ్‌ను బుధవారం అర్ఎం రాజశేఖర్, డీఏం శ్రీనాధ్‌లు పరిశీలించారు. ఈసందర్భంగా బస్టాండ్‌లో ఉన్న పరిస్థితులను కంట్రోలర్ సంపత్‌ను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా బస్టాండ్ అంతా కలియతిరిగి ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక వేయనున్నట్లు పేర్కొన్నారు.

## కుర్చి కాపాడుకోవడానికే బీహార్, ఆంధ్రప్రదేశ్‌కు నిధులు

**చొప్పదండి ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కుర్చి కాపాడుకోవడానికే బీహార్, ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వర్షాన్ని కురిపించి తెలంగాణకు మొండిచెయి చూపించారని కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో బిజేపి ఎంపిలు వారి అసమర్ధతను చాటుకున్నారని ఆరోపించారు. తెలంగాణ బిజేపి ఎంపిలు నిధులు తేకుంటే వారి పదవులకు రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు బిజేపిని చిత్తుగా ఒడించి కాంగ్రెస్‌కు పట్టం కడుతారని అన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం పాడి ఆవు మృతి



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట మండలం బాహుపేట గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో పాడి ఆవు మృతి చెందింది. వివరాల్లోకి గ్రామం పక్కనే ఉన్న విద్యుత్తు ట్రాన్సఫార్మర్ ద్వారా 23 మంది రైతుల బోరు బావులకు నాలుగు గ్రామ పంచాయతీలకు విద్యుత్ సరఫరా జరుగుతుంది. ట్రాన్స్ ఫార్మర్ ఉన్న ప్రాంతంలోనే ఇటీవల స్థిరాస్తి వ్యాపారులు అనుమతులు లేకుండా వెంచర్ నిర్మాణం చేపట్టారు. వెంచర్ డెవలప్మెంట్ నిర్మాణంలో భాగంగా గతంలో పనులు చేస్తున్న క్రమంలో ట్రాన్స్ ఫార్మర్‌కు జేసీబీ తగిలి ట్రాన్స్ ఫార్మర్ కింద పడి పాడై పోయింది. అప్పటినుండి రైతులు, గ్రామస్తులు పలుమార్లు విద్యుత్ అధికారులకు ట్రాన్స్ ఫార్మర్ పెట్టె దిమ్మెను ఎత్తు పెంచి, దాని చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని కోరిన ఎవ్వరు స్పందించకపోవడం వలననే బుధవారం రైతు గంగాదరి రమేష్ పాడి ఆవు మృతి చెందిందని, ఆవు విలువ సుమారు రూ.లక్ష ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా బహుపేట రైతు పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే యేటా వందల మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయని, నిర్లక్ష్యం వీడి విద్యుత్ అధికారులు వెంటనే ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## నేరాలు-దారుణాలు

### తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికునికి తీవ్రగాయాలు

**కట్టంగూర్, జూలై 24,ప్రభాతవార్త**

తాటిచెట్టుపైనుంచి పడి గీత కార్మికుడు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని కురుమర్తిలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించి బాధితుని కుటింబికులు, గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం కురుమర్తికి చెందిన గీత కార్మికుడు చెనగోని నాగయ్య రోజువారీమాదిరిగా కల్లు తీసేందుకు తాటిచెట్టును ఎక్కగా ప్రమాదవశాత్తు జారి తాటి చెట్టుపై నుంచి కిందపడ్డాడు. దీంతో బాధితున్ని హుటాహుటీన ఆసుపత్రికి తరలించారు.

### పాముకాటుకు గురై ఇటుకబట్టి కూలి మృతి

**కట్టంగూర్, జూలై 24,ప్రభాతవార్త**



పాముకాటుకు గురై ఇటుకబట్టీలలో పనిచేసే కూలి మృతిచెందిన సంఘటన మండలకేంద్రం పరిధిలోని రాంనగర్‌లో చోటుచేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించి కట్టంగూర్ ఎస్ఐ నన్నెపంగ శ్రీను అందించిన వివరాల ప్రకారం ఓరిస్సా రాష్ట్రానికి చెందిన మానసింగ్ బిందాని(26) మండలకేంద్రం సమీపంలోని రాంనగర్‌లోగల ఇటుకబట్టీలలో పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి పడుకోగా పాముకాటు వేయడంతో చికిత్స నిమిత్తం నల్లగొండ ఆసుపత్రికి తరలించగా చికిత్స అనంతరం ఇంటికి తీసుకువచ్చారు. ఇంటివద్ద బిందాని ఉంచి మిగతావారు పనికి వెళ్లి వచ్చి చూసేసరికి చనిపోయి ఉన్నారు. ఈమేరకు మృతుని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ శ్రీను వివరించారు.

### 20 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత

**తిరుమలగిరి ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా వ్యక్తి పిడిఎస్ బియ్యం అశోక్ లేలాండ్ వాహనంలో అక్రమంగా తరలిస్తుండగా మండలంలోని కెఆర్‌కె తండా ఎక్స్ రోడ్ సమీపంలో పోలీసులు బుధవారం పట్టుకున్నారు. ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా పుట్టగూడెం గ్రామానికి చెందిన మాడొత్ ఘన్య పిడిఎస్ బియ్యం 40 బ్యాగులు, 20 క్వింటలు అక్రమంగా రవాణా చేయుచుండగా, విశ్వసనీయ సమాచారం మేరకు కెఆర్‌కె తండ ఎక్స్ రోడ్డు వద్ద పట్టుకున్నామని తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జేట్

**చొప్పదండి ప్రభాతవార్త:**

కేంద్రంలో మోడి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి రాగానే కేంద్ర ఆర్థికశాఖమంత్రి నిర్మల సీతారమాన్ పార్లమెంట్‌లో బడ్జెట్ పెట్టారని ఈ బడ్జెట్ వికసిత్ భారత్ లక్ష్యంగా ఉందని బిజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్ అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉందని దేశానికి అన్నం పెట్టే రైతన్నను రాజుగా చేసేలా బడ్జెట్ ఉందని అన్నారు. మోడి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీఠ వేసిన ప్రభుత్వం చరిత్రలో నిలుస్తుందని అన్నారు. ఈ బడ్జెట్‌ను దేశ ప్రజలు స్వీకరిస్తున్నారని తెలిపారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**కోదాడ ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు కోదాడలో ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని దుర్గాపురంలో గల మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన యువ నాయకుడు కేటీఆర్ 10 సంవత్సరాలలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపి హైదరాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, తెలంగాణ ప్రజల ఆశీస్సులతో భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఇంటి ఆవరణలో మొక్కలు నాటారు. బీఆర్ఎస్



పార్టీ పట్టణ అధ్యక్షుడు కుక్కడపు బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవితా రాధా రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనార్టీ, కార్మిక విభాగం నాయకులు షేక్ నయీమ్, మామిడి రామారావు, చింతల నాగేశ్వరరావు, కర్ల సుందర్ బాబు, ముత్తవరపు రమేష్, సాదిక్, సైదులు, నల్ల భూపాల్ రెడ్డి, మాదాల ఉపేందర్, షాకీర్, అబ్బూ, అభిదర్ నాయకుడు బాదే రామారావు తదితరులు పాల్గొన్నారు.




# చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**మునగాల ప్రభాతవార్త:**



చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ అన్నారు. బుధవారం ఆకుపాములలో జరిగిన విద్యార్థి సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బీసీ మంత్రి శాఖను ఏర్పాటు చేయాలని, బీసీ సాబ్ ప్లాన్ కేటాయించాలని, క్రిమిలేయర్ రద్దు చేయాలని తదితర డిమాండ్‌లతో ఆగస్టు 6,7,8 తేదీల్లో బీసీ సంఘం ఆధ్వర్యంలో పార్లమెంట్ దగ్గర జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. దేశ జనాభాలో 50 శాతంపైగా ఉన్న బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, అలాగే బీసీ కుల గణన దేశవ్యాప్తంగా చేయాలని, కేంద్రంలో ప్రత్యేక మంత్రి శాఖను ఏర్పాటు చేసి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చేయాలని అన్నారు. విద్యారంగానికి సంబంధించి అధిక నిధులు కేటాయించాలని, యువత ఉపాధి కోసం ప్రత్యేక రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 6, 7, 8 తేదీల్లో పార్లమెంట్ దగ్గర జరిగే మహా ధర్నాకు బీసీలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దొంతగాని నాగేశ్వరావు, పోలంపల్లి మణికంఠ, పోలంపల్లి అశోక్, అమరగాని ఉపేందర్, పోలంపల్లి వీరబాబు, వేముల శివ, సురగని పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులో వివక్షత

**నడిగూడెం,జూలై24,ప్రభాతవార్త :**



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని బడ్జెట్ కేటాయింపులో వివక్షణ చూపారని మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. కేంద్రప్రభుత్వం కక్ష్యపూరితంగా వ్యవ హరించిందని అన్నారు. బడ్జెట్‌లో తెలంగాణ అనే పదాన్ని నిషేధించారని అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడు ఇలా జరగలేదని అన్నారు. వికసిత్ భారత్‌లో తెలంగాణ భాగం కాదని, కేంద్ర భావిస్తున్నట్లు తాజా వైఖరి స్పష్టం చేస్తుందని అన్నారు. తెలంగాణ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని, ముఖ్యమంత్రి, మంత్రులు ప్రధానమంత్రిని కలిసినప్పటికి బడ్జెట్‌లో తెలంగాణను విస్మరించి అన్యాయం చేశారని అన్నారు. విభజన చట్టంలో పొందుపరిచిన మేరకు ఆంధ్రప్రదేశ్‌కు నిధులు కేటాయించినప్పుడు అదే చట్టంలో పేర్కొన్న తెలంగాణ అంశాలపై ఎందుకు వివక్షత చూపించారని అన్నారు. దక్షిణాధి రాష్ట్రాల పట్ల కేంద్ర వివక్షత ప్రదర్శిస్తుందని అన్నారు. ప్రతి రాష్ట్రంలో ఐఐఎం ఏర్పాటు చేయాలని సంకల్పించిన నేపథ్యంలో తెలంగాణలో ఐఐఎం ఏర్పాటు చేయాలని, ప్రధానమంత్రిని కలిసి విన్నవించినప్పటికి నిర్లక్ష్యం చేశారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు కావాల్సిన మేరకు బడ్జెట్‌లో నిధులు కేటాయించి తెలంగాణను పూర్తి స్థాయిలో పక్కన పెట్టారని అన్నారు.

# బడ్డీ కోట్లు తొలగించ వద్దంటూ మున్సిపల్ చైర్మన్‌కు వినతిపత్రం

**కోదాడ ప్రభాతవార్త:**

పట్టణంలోని బడ్డీ కోట్లను తొలగించి తమను రోడ్డున పడేయవద్దంటూ పలువురు చిరు వ్యాపారులు, బడ్డీ కోట్ల సంఘం నాయకులు బుధవారం మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీలను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘ గౌరవ అధ్యక్షులు షేక్ నయీమ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలంలో మున్సిపాలిటీకి పన్ను చెల్లిస్తూ గత 50 సంవత్సరాల నుండి బడ్డీ కోట్లు వేసుకొని పేదలు ఉపాధి పొందుతున్నారని, ఇప్పటికిప్పుడు వారిని ఖాళీ చేయిస్తే కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అనేకమంది ఈ విలువైనటువంటి స్థలాన్ని ఆక్రమించేందుకు వచ్చిన వారిపై ధర్నాలు, పోరాటాలు చేసి ఇంతకాలం ఈ స్థలాన్ని కాపాడుకుంటూ వచ్చామని అన్నారు. దారిద్య రేఖకు దిగువన ఉన్న




పేద లందరికీ పట్ల దయవుంచి మినీ షాపులను నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పాండురంగారావు, ఉపాధ్యక్షులు దస్తగీర్, కోశాధికారి మహమ్మద్ అలీ, సైదులు రామారావు, సోమయ్య, వేణుగోపాలరావు, జాఫర్, అబ్దుల్ రహీం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ ఏఈగా లావణ్య

**నడిగూడెం,జూలై24,ప్రభాతవార్త :**

మండల పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా కే.లావణ్య బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. నూతనకల్ మండలం నుంచి బదిలీపై ఆమె ఇక్కడికి వచ్చినట్లు ఎంపీడీవో సయ్యద్‌ఇమామ్ తెలిపారు. మండలంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

# రైతు భీమాకు ధరఖాస్తులు చేసుకోవాలి

**నడిగూడెం,జూలై24,ప్రభాతవార్త :**

కొత్తరైతులు రైతు భీమా పొందేందుకు గాను ఆగష్టు 5 లోపు ధరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి బీ.రాజు తెలిపారు. మండలంలోని సిరిపురం రైతు వేదికలో బుధవారం రైతు భీమా ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. గతంలో రైతు భీమా చేయించుకున్న రైతులు అందులో ఏమైనా నామిని మార్పులు, చేర్పులు ఉంటే ఈ నెల 30లోపు ధరఖాస్తులను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలని కోరారు. రైతు భీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# విద్యార్థుల ప్రగతి పరిశీలన

**నడిగూడెం,జూలై24,ప్రభాతవార్త :**



మండలంలోని తెల్లబెల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలను ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి బుధవారం పరిశీలించారు. శ్రీరంగాపురం, ప్రాథమిక పాఠశాలను సందర్శించి తరగతి గదిలో విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. గణితం, ఇంగ్లీష్ సబ్జెక్టులలో విద్యార్థుల విజ్ఞానాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. శిక్షా సప్తాహ్ కార్యక్రమాలు రోజు వారీగా విద్యార్థులకు తెలియజేసి వారితో ప్రాక్టిస్ చేయించాలన్నారు. చాకిరాల, రత్నవరం, పాఠశాలలను కూడా సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ రామారావు, ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, రవీందర్, సురేష్, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన త్రివేణి డిగ్రీ కళాశాల

**కోదాడ ప్రభాతవార్త:**




మహాత్మా గాంధీ యూనివర్సిటీ మంగళవారం ప్రకటించిన డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో స్థానిక త్రివేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మంచి ఫలితాలు సాధించారు. కళాశాలకు చెందిన ఆర్.భాగ్యలక్ష్మి రెండవ సెమిస్టర్‌లో 10/10 జీపీఏ గ్రేడ్, నాలుగో సెమిస్టర్‌లో ఎండి.దానిష్ ఉజ్మా 9.88, ఆరో సెమిస్టర్‌లో దొంగరి స్వస్తిత 9.52, కొండా ప్రసన్న 9.48 జీపీఏ గ్రేడ్ సాధించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**నడిగూడెం,జూలై24,ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నడిగూడెంలో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బుధవారం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ బీఆర్ఎస్ అధ్యక్షుడు భువనగిరి ఉపేందర్, కార్యదర్శి కాసాని సతీష్, నాయకులు ఆంజనేయులు, బొల్లం శ్రీనివాస్, ధనయ్య, ప్రవీణ్, రఫీ, మౌలానా, సైదులు, లింగయ్య, వీరబాబు, మురళీకృష్ణ, ఉదయ్‌భాస్కర్, వెంకటేష్, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలను అభివృద్ధి పథంలో ముందుంచిన వ్యక్తి కేసీఆర్

**-మాజీ మంత్రి దయాకర్‌రావు**




ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : మహిళలను అభివృద్ధి పథంలో ముందుంచడంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యపాత్ర పోషించారని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని సత్యసాయి ఫంక్షన్‌హాల్‌లో మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా బుధవారం పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఏర్పాటుచేసిన కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని శిక్షణ పొందిన లింగాలఘణపురం మండలానికి చెందిన మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అనంతరం దయాకర్‌రావు మాట్లాడుతూ మహిళల గురించి ఆలోచించి పథకాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రులు ఇద్దరే ఇద్దరని ఒకరు ఎన్‌టీఆర్ కాగా, మరొకరు కేసీఆర్ అన్నారు. నాడు ఎన్‌టీఆర్ మహిళల గురించి ఆలోచించి డ్వాక్రా గ్రూపులు పెడితే నేడు కేసీఆర్ ఐకేపీ సెంటర్లను బలోపేతం చేసి మహిళలను అభివృద్ధి పథంలో ముందుంచడంలో ముఖ్యపాత్ర పోషించారన్నారు. నేడు ఈ ప్రభుత్వం మసిపూసి మారేడు కాయచేసినట్లుగా మహిళలకు 2500పెన్షన్లు పెంచుతాం, రైతుబంధు పెంచుతాం, కళ్యాణలక్ష్మీ లక్షరూపాయలతోపాటు తులం బంగారం అనేసరికి ప్రజలు మోసపోయి కాంగ్రెస్‌పార్టీకి అధికారం కట్టబెట్టారన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇవ్వకుండా ఆ డబ్బులు ఏదో రైతు రుణమాఫీ అని నిధులు మళ్లించి ఆ రుణమాఫీకి కూడా అనేక కొర్రీలు పెట్టి రైతులను మోసం చేస్తున్నదన్నారు. కుటుంబం సాఫీగా నడవాలంటే భర్తతోపాటు భార్యకూడా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అందుకోసమే నేడు కేటీఆర్ బర్త్‌డే సందర్భంగా పోచంపల్లి ఫౌండేషన్ ద్వారా కుట్టుమిషన్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ, బస్వగాని శ్రీనివాస్, వికలాంగుల కార్పోరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి, మండల మాజీ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## దయాకర్‌రావు ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

దేవరుప్పుల, జూలై 24 ప్రభాతవార్త : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా దేవరుప్పుల మండలకేంద్రంలోని బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో మండలపార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన కేటీఆర్ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరయ్యారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్, మండల నాయకులు కొల్లూరి సోమయ్య, జోగు సోమనర్సయ్య, ఏల సోమసుందర్, కొత్త జలేందర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్, సుడిగెల హనుమంతు, కోతి ప్రవీణ్, తాళ్లపల్లి మహేష్, కుతాటి నర్సింహులు, కారుపోతుల భిక్షపతి, అనంతోజు కృష్ణమూర్తి, గండిపెల్లి యాకయ్య, దుబ్బాక రత్నాకర్‌రెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.



## మండల ప్రత్యేక అధికారుల సమీక్ష సమావేశం

పాలకుర్తి, జూలై 24 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలో మండల ప్రత్యేకాధికారి డీఆర్‌డీవో మొగులప్ప అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, ఏపీవోలు పలు అంశాలమీద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మొగులప్ప మాట్లాడుతూ ప్రతీ బుధవారం ప్రత్యేకాధికారులు పంచాయతీకార్యదర్శులు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీచేయాలని, ప్రతీ గురువారం గ్రామాలలోని పాఠశాలలను సందర్శించాలని, మంగళ, శుక్రవారాల్లో డ్రై డేగా పాటించి వాటరింగ్ డే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అలాగే గ్రామాలలో కుక్కల బెడద నుంచి గ్రామ ప్రజలను కాపాడేందుకు తగు చర్యలు తీసుకుంటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. డీఆర్‌డీఏ పీడీ మొగులప్ప, ఎంపీడీవో రాములు, ఏపీవో మంజుల, మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

# ఏ లక్ష్యంతో ఇచ్చామో ఆ లక్ష్యం సాధించాలి

**- రాజకీయంగా మభ్యపెట్టడానికి కుట్టుమిషన్‌లు ఇవ్వడంలేదు**

**- కుట్టుమిషన్‌లతో నాపని అయిపోలేదు.. తిరిగి పనికల్పిస్తా..**

**- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : మేము ఏ లక్ష్యంతో కుట్టుమిషన్‌లు ఇచ్చామో ఆ లక్ష్యం సాధించే విధంగా ఉండాలని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జనగామ మండలం యశ్వంతాపూర్ గ్రామ పరిధిలోగల శ్రీసత్యసాయి కన్వెన్షన్‌హాల్‌లో పోచంపల్లి ఫౌండేషన్ అండ్ సీఎస్ఆర్ సంస్థ ఆధ్వర్యంలో లింగాలఘణపురం మండలానికి చెందిన కుట్టు శిక్షణ పొందిన సుమారు వేయి మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ పోచంపల్లిశ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో మభ్యపెట్టేందుకో లేదా ఇక్కడ ఎమ్మెల్యేగానో ఎంపీగానో కావాలనే ఉద్దేశంతో ఈ కుట్టుమిషన్లు అందించడం లేదని, మా అక్క చెల్లెల్లు వారి కాళ్లపై నిలబడాలనే సంకల్పంతో పోచంపల్లి ఫౌండేషన్ ద్వారా వేయి మంది మహిళలకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కుట్టు మిషన్ పంపిణీతోనే నా పని అయిపోలేదని, మీకు తిరిగి పనికల్పిస్తానని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మేము ఏ లక్ష్యంతో కుట్టు మిషన్లను ఇచ్చామో ఆ లక్ష్యం సాధించే విధంగా ఉండాలి కానీ ఎవరూ వాటిని అమ్ముకోవద్దని సూచించారు. అలాగే రాబోయే రోజుల్లో మహిలలతోపాటు మీ మండలంలో గల యువతకు స్పొట్స్ కిట్స్, నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మా ఫౌండేషనన ద్వారా అందిస్తామన్నారు. మీ వాళ్లనుంచి ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లుగా గెలువ వచ్చు, మీకు ఆ చాతుర్యం ఉంటే మిమ్మలను రాజకీయాలలో తీసుకొని వస్తానని అవకాశం కల్పిస్తామన్నారు. అదేవిధంగా జీడికల్ ఆలయ అభివృద్ధి ఏవిధంగా చేయాలో అనుకున్నానో అదేవిధంగా మీ అభివృద్ధికోసం ఈ కార్యక్రమం తీసుకుని రావడం జరిగిందని తెలిపారు. అనంతరం కేటీఆర్ జన్మదిన కేక్‌ను కట్‌చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ, బస్వగాని శ్రీనివాస్, వికలాంగుల కార్పోరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి, మండల మాజీ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## గీతా విద్యాలయంలో ఘనంగా పోచమ్మ బోనాలు

చొప్పదండి ప్రభాతవార్త : చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయం పాఠశాలలో ఘనంగా పోచమ్మ బోనాలు పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషాదారణలతో అమ్మవారు పోతురాజుల సాంస్కృతి సాంప్రదాయమైన దుస్తులు దరించి నృత్యాలతో ర్యాలీతో ఊరేగింపుతో పాఠశాల నుండి పోచమ్మ గుడికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ట్రస్మా మండల శాఖ అద్యక్షులు గుర్రం ఆనందరెడ్డి, ప్రిన్సిపాల్ లింగారావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీసోమేశ్వర ఆలయంలో సంకటహర చతుర్థి

పాలకుర్తి, జూలై 24 ప్రభాతవార్త : పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో సంకటహర చతుర్థి సందర్భంగా శ్రీ మహాగణాధిపతి స్వామివారికి ప్రదోషకాల గణపతి ఉపనిషత్తుతో అభిషేకం, గరకదండ అలంకరణ, నీరాజనం మంత్రపుష్పములు తీర్థప్రసాద వితరణ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై జేసీ విచారణ

రఘునాథపల్లి, జూలై 24 ప్రభాతవార్త :



గత ఐదేళ్ల కాలంలో రఘునాథపల్లి గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగానికి మాజీ సర్పంచ్ పాల్పడ్డాడని కలెక్టర్ కార్యాలయంలోని గ్రీవెన్స్ సెల్‌లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషాకు స్థానికులు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం జాయింట్ కలెక్టర్ పింకేష్‌కుమార్ జీపీ కార్యాలయానికి చేరుకొని డీపీవో అనిల్‌కుమార్ సమక్షంలో గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టారు. ఇప్పటివరకు నిధుల దుర్వినియోగంపై ఎందుకు విచారణ ఆలస్యం చేశారంటూ డీపీవో అనిల్‌కుమార్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనిపై వెంటనే విచారణ ప్రారంభించి వాస్తవాలు ఏమిటనేది త్వరగా పూర్తిచేసి నివేదిక ద్వారా అందించాలని జాయింట్ కలెక్టర్ డీపీవోను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ యుగేంధర్, ఎంపీడీవో శ్రీనివాసులు, మండల స్పెషల్‌ఆఫీసర్ రాజేందర్, ఎంపీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కవిత, ఫిర్యాదుదారులు స్థానికులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

తరిగొప్పుల, జూలై 24 ప్రభాతవార్త : తరిగొప్పుల మండలపరిధిలోని కనీల కుంట్ల గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి అనిల్ అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రానికి వచ్చే పిల్లలకు, గర్భిణీలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని నాణ్యతగా తగు మోతాదులో అందించాలని, పిల్లలు మంచి లక్షణాలు పొందే విధంగా అవగాహనతో కూడిన విద్య అందించాలని తగు మోతాదులో అందించాలని, పిల్లలు మంచి లక్షణాలు పొందేవిధంగా అవగాహనతో కూడిన విద్యను అందించాలని, తగు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో ఆలేటి దేవేందర్‌రెడ్డి, ఎంపీవో మిస్బా ఆలం, పంచాయతీ కార్యదర్శి బండి భాగ్యలక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకిత భావంతోపని చేయాలి

**జిల్లా విద్యాశాఖఅధికారి వాసంతి**

*హనుమకొండ ఎడ్యుకేషన్, జూలై 24, (ప్రభాతవార్త :*



ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి ప్రభుత్వ బదులను బలోపేతం చేయాలని హన్మకొండ, వరంగల్ జిల్లాల జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి అన్నారు. బుధవారం అయినవోలు మండలం ఒంటిమామిడిపల్లి ఉన్నత పాఠశాలను హనుమకొండ డి.ఈ.ఓ. వాసంతి అకస్మికంఠ తనిఖీ చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విభిన్నంగా సమాజ భాగస్వామ్యంతో విజయ పథంలో దూసుకెళ్తున్న ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరానికి విద్యార్థులు నమోదు ఎలా ఉంది? ఏకరూప దుస్తులు అందరికి అందాయా? ప్రభుత్వ ఉచిత పాఠ్య పుస్తకాలు మరియు రాత పుస్తకాలు అందరి విద్యార్థులకు అందచేసారా? మధ్యాహ్నభోజనం మెనూ ప్రకారం పంపిణీ చేస్తున్నారా? ఎఫ్ ఎల్ ఎన్ ఉన్నతి లక్ష్య ప్రోగ్రాముల ద్వారా విద్యార్థులలో కనీస అభ్యసన సామర్థ్యాలు ఎంత మేరకు వృద్ధి చెందాయి? లాంటి విషయాలను ప్రధానోపాధ్యులు ప్రతాప్ రత్న కుమార్‌ని అడిగి తెలెసుకున్నారు. ఈవిద్యా సంవత్సరం కొత్తగా చేరిన 67 మంది విద్యార్థులతో కలిపి మొత్తం విద్యార్థుల సంఖ్య 520 కి చేరడంతో ఉపాధ్యాయులు అవసరం ఏమేరకు ఉంది, ఇంకా ఎంత మంది ఉపాధ్యాయులు అవసరం ఉన్నారు? గత సంవత్సరం ఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నారు? డిప్యూటేషన్‌పైన ఏవరిని నియమించారు? తదితర విషయాలు తెలుసుకొని ప్రస్తుతానికి కావాల్సిన ఉపాధ్యాయును వెంటనే నియమిస్తామని హామీ ఇచ్చారు. గడిచిన సంవత్సరాల్లో పదవ తరగతి నూరు శాతం ఫలితాలు సాధించడం ఎంఎంఎస్ లాంటి జాతీయ స్థాయి పరీక్షల్లో ఏడుగురు విద్యార్థులు అర్హత సాధించడం గొప్ప విషయం అని చెప్పారు. అందరూ ఎస్జీటీ ఉపాధ్యాయులైనప్పటికీ 6 వ తరగతి నుండి 10వ తరగతుల వరకు ఉపాధ్యాయుల నిర్వహణ బాగుందని కొనియాడారు. ఇంకా బాగ కష్టపడి పాఠశాల ప్రతిష్టని పెంచుతూ ప్రభుత్వ పాఠశాలలపైన ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని కొనసాగించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డిఈఓ వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా క్యాంటిన్ ఏర్పాటుకు చర్యలు

**నగర మేయర్ గుండు సుధారాణి**

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జూలై 24, (ప్రభాతవార్త*



ఇందిర మహిళా క్యాంటిన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో మెప్మా అధికారులతో ఇందిరమ్మ మహిళ శక్తి కార్యక్రమ అమలు ఏర్పాటుపై చేసిన సమావేశంలో మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహిళలు సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా మహిళలకు ఆర్థిక పరిపుష్టిని కలిగించి వారిని ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని స్వయం సహాయక మహిళా బృందాలను ప్రోత్సహించి వారికి ఫుడ్ ప్రాసెసింగ్‌లో శిక్షణ ఇవ్వడంతో పాటు తద్వారా క్యాంటీన్ల ఏర్పాటును ప్రోత్సహించడం జరుగుతుందని ఇందులో భాగంగా బల్దియా ప్రధాన కార్యాలయం కాశీబుగ్గ కాజీపేట సర్కిల్ కార్యాలయాలతో కలిపి బల్దియా వ్యాప్తంగా 5 క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రతిపాదనను సిద్ధం చేయాలని అన్నారు. అదేవిధంగా తొలిదశలో భాగంగా సుమారు 30 ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్‌ల ఏర్పాటుకు సభ్యులకు సిఓలు అవగాహన కలిగించి వారిచే యూనిట్ల ఏర్పాటుకు చొరవ చూపడంతో పాటు ఎస్‌హెచ్‌జి సభ్యులకు ఉపాధి అందించడానికి వివిధ ఉత్పత్తుల తయారీలో శిక్షణ అందించడానికి శాశ్వత కేంద్రం ఏర్పాటు చేయాలని మేయర్ సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, టిఎంసి రమేష్, సిఓలు సకినాల రమేష్, శ్రీలత, ఆలీ, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులు అధికదిగుబడులు సాధించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులు అధికంగా దిగుబడులు సాధించాలని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. లింగాలఘణపురం మండలం వనపర్తి గ్రామ పరిధిలోని ఆయిల్‌ఫామ్ తోటలను కలెక్టర్ బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా బోయినపల్లి రేణుక, నితీష్‌రావులకు సంబంధించిన మూడేళ్ల వయసుగల తోటను, కోడె రాములు కుటుంబానికి చెందిన ఆరునెలల వయసుగల తోటలను సందర్శించి రైతులతో మాట్లాడారు. పామ్ ఆయిల్ పంట సాగు ఎలా ఉందని, సాగులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈసంద ర్భంగా రైతులు పంట లాభదాయకంగా ఉందని, దీర్ఘకాలిక పంట కావడంతో తమకు సాగుచేయడం బాగుందని వివరించినట్లు తెలిపారు. ఈసంవత్సరం జిల్లాకు 3వేల ఎకరాలకు సాగుకోసం లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 440ఎకరాల్లో మొక్కలు నాటడం జరిగిందని, ప్రభుత్వం నుంచి ఈ ఆయిల్‌ఫామ్ పంట సాగు కోసం రైతులకు ఆర్థికసాయం, డ్రిప్ మొక్కలకు 80నుంచి 100శాతం రాయితీలు అందించడం జరుగుతుందని తెలిపారు.

**- విద్యార్థులకు నాణ్యతతోకూడిన ఆహారం అందించాలి..:**



లింగాలఘణపురం మండలంలోని వనపర్తి గ్రామ పరిధిలోగల ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించి మధ్యాహ్న భోజనపథకం కింద విద్యార్థులకు అందించే ఆహారాన్ని పరిశీలించారు.

ఈసందర్భంగా వంటశాలను తనిఖీచేసి పరిశుభ్రతను పాటించాలని, విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను పరిశీలించి శుచిరుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని తెలిపారు. అమ్మ ఆదర్శపాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన అభివృద్ధి పనులను తనిఖీచేసి త్వరగా పూరినత చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులు ప్రతీరోజు బడికి హాజరు కావాలని, ఉపాధ్యాయులు సమయపాలన తప్పనిసరిగా పాటిం చాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సంద ర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా పిల్లల ఎత్తు, బరువులను, రిజిస్ట ర్లను పర్యవేక్షించారు. కేంద్ర నిర్వాహకులు రిజిస్టర్లను సరైన విధంగా నిర్వ హించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీపీఓ వినోద్‌కుమార్, డీఈవో కె.రాము, డీడబ్ల్యుఓ జయంతి, ఉద్యానవన శాఖ అధికారిణి కెఆర్.లత, తహసీల్దార్ వినయలత, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి మార్నేని పరమార్శ


*ఐనవోలు,(ప్రభాతవార్త*



మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన మామిండ్ల తిరుపతి ఇటీవల రోడ్డు ప్రమా దంలో మృతి చెందిన విషయం తెలిసిందే.కాగా బుధవారం మృతుడి దశదిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావు హాజరై మృతుడి చిత్ర పటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శలో మాజీ సర్పంచ్‌లు ఆడెపు దయాకర్,జన్ను కుమారస్వామి, మాజీ ఎంపీటీసీలు కద్దూరి రాజు,బొల్లెపెల్లి మధుగౌడ్,మాజీ ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్,మండల నాయకులు కొత్తూరి మధుకర్,కొత్తూరి సునిల్ తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీలు సందర్శించిన అదనపు కలెక్టర్

*గూడూరు, జూలై 24, (ప్రభాతవార్త*



మండలంలోని బ్రాహ్మణపల్లి, అయో ధ్యాపురం గ్రామ పంచాయ తీలను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో బుధవారం సందర్శించారు. మండలంలో కొంత మంది జూనియర్ పంచా యతీ కార్యదర్శులు సర్వీసుల రెగ్యులరైజన్ ప్రక్రియలో భాగంగా అదనపు కలెక్టర్ ఈ రెండు పంచాయతీలను సందర్శించి రికార్డుల నిర్వహణ తీరును పరిశీలించారు. గ్రామపంచాయతీల పరిధిలో పారిశుద్య నిర్వహణ, నర్సరీల నిర్వ హణలతో పాటు ఇతర విధి నిర్వహణలకు సంబంధించి పనుల ప్రగతిని ఆయన పరిశీలించారు. ఇంకుడు గుంతల నిర్మాణాలపై సమీక్షించారు. అదనపు కలెక్టర్ వెంట ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణ ఉన్నారు.

## అంగన్‌వాడీకేంద్రం, అమ్మ ఆదర్శపాఠశాలల పనులు పరిశీలన

**-అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*బచ్చన్నపేట, జూలై 24 (ప్రభాతవార్త :*



మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల అంగన్‌వాడీ కేంద్రాన్ని అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించి అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ పరిశీలించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ చిన్నారులు అదనపు కలెక్టర్‌కు పూలతోస్వాగతం పలికారు. ఈ క్రమంలోఅంగన్వాడీ కేంద్రంలోని చిన్నారుల బరువు, పోషణకు సంబంధించిన రికార్డులను తనిఖీచేశారు. పిల్లల ఎత్తుకు బరువు కొలతలను పర్యవేక్షించారు. వంట గదిలోని గుడ్లు, పాలు, పప్పు వంటి సరుకుల నాణ్యతను పరిశీలించి పౌష్టికాహారం అందించాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. అనంతరం జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి వనమహోత్సవంలో భాగంగా పూలమొక్కను నాటారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు, విద్యుత్‌సరఫరా, తాగునీరు వంటి వాటిపై సిబ్బందికి సూచనలు చేశారు. మిగిలిన మరమ్మతుల పనులలో వేగం పెంచాలని ఆదేశించారు. తనిఖీలో ఎంపీడీవో విశాలాక్షి, సీడీపీవో రమాదేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# భూగర్భ జలాల సుస్థిరతకు ప్రణాళికల అవసరం ఉంది - కృష్ణమూర్తి

*నార్కట్‌పల్లి, జూలై 24 ప్రభాతవార్త*

దేశ జనాభాకు అనుగుణంగా సహజ వనరుల వినియోగంతో పాటు సుస్థిర నిర్వహణ నిపుణుల అవసరం ఉందని, వారు అందుకు తగిన ప్రణాళికలు చేయవలసని అవరం ఎంతైనా ఉందని సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు రీజనల్ డైరెక్టర్ జి.కృష్ణమూర్తి అన్నారు.బుధవారం మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం జియాలజీ విభాగం మరియు సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని రిజిస్ట్రార్ అలువాల రవి, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా॥ప్రేమ్ సాగర్ తో కలిసి ప్రారంభించి మాట్లాడారు.మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోడానికి జల వినియోగంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలో భూగర్భ జలాల స్థితిగతులపై విద్యార్థులకు వివరించారు.వర్షాధారం మరియు నూతన ప్రాజెక్టులను సక్రమంగా వినియోగించుకుని అభివృద్ధి పథ ంలో నడవాలని సూచించారు. భూగర్భ జలవనరుల రంగంలో మానవ వనరుల అభివృద్ధి అవసరాన్ని గుర్తు చేశారు రిజిస్ట్రార్ అలువాల రవి.రైతులు, సామాన్య



ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను నిష్ణాతులైన భూగర్భ శాస్త్ర నిపుణుల అవసరాన్ని ఇటువంటి కార్యక్రమాల ద్వారా అధిగమించవచ్చని అన్నారు. అనంతరం బోర్డు శాస్త్రవేత్తలు డా॥ఎం.సుధీర్ కుమార్, రాణి, డా॥విట్టల, టి.మాధవ్,యాదయ్య తదితరులు వివిధ అంశాలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో శాఖ అధిపతి మధుసుధన్ రెడ్డి, ఆంజనేయులు, మచ్చేందర్, సుధాకర్ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జంగమ్మ మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు : సిపిఎం



*చిట్యాల రూరల్, జూలై 24, ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ నాయకురాలు, గ్రామ మాజీ సర్పంచి ఆవుల జంగమ్మ మంగళ వారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆ పార్టీ కేంద్ర కమిటి సభ్యుడు, మాజీ శాసనమండలి సభ్యుడు చెరుపల్లి సీతారాములు బుదవారం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి, పార్టీ నాయకులతో కలిసి ఆ గ్రామంలోని జంగమ్మ నివాసానికి వెళ్ళి మృతదేహాన్ని సందర్శించారు. మృతదేహంపై పార్టీ జెందాను కప్పి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ గ్రామ ప్రజల హక్కుల కోసం నిరంతరం కమ్యూనిస్టుగా పోరాడిన జంగమ్మ సేవలు మరువలేనివన్నారు. ఇతర రాజకీయ పార్టీల నుండి ఒత్తిడులు వచ్చినా సిపిఎం పార్టీని వీడని దీశాలి అని పేర్కొన్నారు. విలువలకు కట్టుబడి పనిచేసి మంచి కమ్యూనిస్టు కార్యకర్తగా, ప్రజా ప్రతినిధిగా ప్రజల మన్ననలు పొందిందని కొనియాడారు. ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయ కులు బొంతల చంద్రారెడ్డిలు మాట్లాడుతూ జంగమ్మ సర్పంచిగా గ్రామ అభివృద్ధికి, గ్రామంలో సిపిఎం పార్టీ నిర్మాణానికి ఎంతో కృషి చేశారని, ఆమె మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, పార్టీ రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల పార్టీ నాయకులు కత్తుల లింగ స్వామి, మెట్టు నర్సింహ, యండి జహంగీర్, కొసనపు లింగారెడ్డి, గుంటోజు నర్సింహచారి, కత్తుల యాదయ్య, జోగు లక్ష్మయ్య, నారాయణ రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు ఆవుల యాదయ్య, పాల్గొన్నారు.

# అధికారం కాదు ప్రజాసేవే ముఖ్యంగా పని చేసే మహానాయకుడు కేటీఆర్

*నార్కట్‌పల్లి, జూలై 24 ప్రభాతవార్త*

పార్టీలకు, పదవులకు అతీతంగా నిరంతరం ప్రజా సేవలోనే తృప్తి చెందే ప్రజానాయకుడు కేటీఆర్ అని నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం కేటీఆర్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయి పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు.అధికారంలో ఉన్నా లేకున్నా ఆపదలో ఉన్నామని ఒక్క ట్వీట్ చేస్తే చాలు అర్ధరాత్రి కూడా స్పందించే మనవతావాది కేటీఆర్ అని కొనియాడారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మండలానికి వందల కోట్ల నిధులను కేటాయించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించి నాయకులని అభివర్ణించారు.కొత్త ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న కార్యక్రమాలను పూర్తి చేసి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని, లేదంటే తమ



నాయ కుని సారథ్యంలో ప్రజలకు అండగా మేమున్నామని అన్నారు. కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, దుబ్బాక శ్రీధర్, మేకల రాజిరెడ్డి, మల్గ బాలకృష్ణ, వెంకన్న, పుల్లెంల వెంకట్, పసునూరి శ్రీనివాస్,వెంకట్ రెడ్డి, కమ్మంపాటి వెంకటయ్య,సత్తిరెడ్డి,రమేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

**చిట్యాల, జులై24, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మాజీ మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను చిట్యాలలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ పట్టణ పార్టీ పొన్నం లక్ష్మయ్య



ఆధ్వర్యంలో కెటిఆర్ జన్మదిన వేడులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కౌన్సిలర్ శేపూరి రవీందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, రుద్రవరం యాదయ్య, కన్నబోయిన శ్రీశైలం, కోనేటి ఎల్లయ్య, కందాటి రమేష్ రెడ్డి, సాయి రెడ్డి ప్రతాప్‌రెడ్డి, పోకల రాములు, ఆగు అశోక్, ఆవుల ఆనంద్, బల్గూరి సైదులు, జిట్ట కృష్ణ, జిట్ట శేఖర్, ఇరుగుదిండ్ల గణేష్, మేడి ఉపేందర్, రామగిరి జనార్ధన్‌రావు తదితరులున్నారు.

# డిండిలో ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

**డిండి, జూలై 24,ప్రభాతవార్త** డిండి మండలకేంద్రంలో బుధవారం టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గిరమోని శ్రీనివాస్,తండు చంద్రయ్య, గుర్రం సురేష్, ఎం.డి.రషీద్, మేడమోని నిరంజన్, పీర్ మహమ్మద్,బాసిత్, జయవర్ధన్, గొడుగు శ్రీశైలం, ఐలేష్ చారి, మునగపాటి శ్రీను,కటికర్ల కరుణాకర్, మోహినొద్దీన్, వినోద్, జంతుక రెనయ్య,అన్వర్, జహంగీర్, జహీర్, దేవేందర్, హుస్సేన్, సైదులు, వంశీ, జానీ, మహేష్ పాల్గొన్నారు.



# తల్లికి తలకొరివి పెట్టిన తనయ

**- అన్నీ తానై.... తల్లికి వారసురాలై**

**- అంత్యక్రియలు నిర్వహించిన తనయ**



**చిట్యాల రూరల్, జులై 24, ప్రభాతవార్త:** అనారోగ్యంతో మృతి చెందిన తల్లికి ఓ కూతురు తలకొరివి పెట్టి కన్న రుణాన్ని తీర్చుకుంది. పలువురి కంటతడి పెట్టించిన ఈ ఘటన చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సుంకెనపల్లి గ్రామానికి చెందిన సిపిఎం నాయకురాలు, మాజీ సర్పంచి ఆవుల జంగమ్మ (75) గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ మంగళవారం మృతి చెందింది. మృతురాలికి భర్త యాదగిరి, కూతురు అండాలు ఉన్నారు.ఆమెకు ఉన్న ఒక కుమారుడు సుమారు 20ఏళ్ళ క్రితం మృతిచెందాడు. దీంతో మృతురాలికి కుమారుడు లేకపోవడంతో కూతురు అండాలు పుట్టెడు దు:ఖంతో తల్లికి తలకొరివి పెట్టింది. అన్నీ తానై ముందు నడిచి అంత్యక్రియలు నిర్వహించి తన మాతృరుణం తీర్చుకుంది. ఆమెను చూసిన గ్రామస్తులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు.

# బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా మాస శ్రీనివాస్

*చిట్యాల, జులై24, ప్రభాతవార్త:*



భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా చిట్యాల పట్టణానికి చెందిన మాస శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు వర్షిత్‌రెడ్డి, మోర్చా కార్యవర్గ సభ్యుడు వేముల అశోక్, నకిరేకంటి మొగులయ్య, క్రాంతి కిరణ్, కుమ్మరి శంకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేసి పదోన్నతిపై బదిలయిన ఉపాధ్యాయులకు బుధవారం ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 14 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో నేడు 90 మంది విద్యార్థులను చేర్పించి మంచి బోధన అందించి ఉపాధ్యాయులు బదిలీ మరియు పదోన్నతిపై వెళ్లడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు దాసరి శ్రీధర్, పాశం భాస్కర్, గోల్కొండ శ్రీధర్, సీనియర్ ఉపాధ్యాయులు తాడూరి సంపత్‌కుమార్, మారేపల్లి రాజు, గుడికాడి కొమురయ్య, శనిగరం నారాయణ, అజ్మీరా కవిత, జడల విజయశ్రీలతో పాటు పలువురు విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌కు అన్ని వర్గాల ఆమోదం

## కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌కు అన్ని వర్గాల ఆమోదం

### - తెలంగాణకు నిధులు కేటాయింపు పట్ల చర్చకు సిద్ధం

### - బిజెపి కిసాన్ సెల్ జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి

*నేరేడుచర్ల జూలై 24 ప్రభాతవార్త*



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ఆమోదం పొందిందని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, కేరళ రాష్ట్ర ఇంఛార్జ్ గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం నేరేడుచర్లలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి నిధుల కేటాయింపుపై చర్చకు సిద్ధమని పేర్కొన్నారు. బడ్జెట్ అనేది కేవలం ఒకటి, రెండు రాష్ట్రాలకు మాత్రమే వర్తించదని, అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా వర్తిస్తుందన్నారు. వ్యవసాయ రంగానికి బిజెపి ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. ఎంఎస్పీ పెంపు, యూరిపై సబ్సిడి, తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి కూడా వర్తిస్తుందన్నారు. త్రిబుల్ ఆర్, హైద్రాబాద్ అభివృద్ధికి కేంద్రం నిధులు విడుదల చేసిందో లేదో కాంగ్రెస్ పార్టీ చెప్పాలన్నారు. ప్రధానమంత్రి మోడీని కోరాం బడ్జెట్‌లో మొండి చేయి చూపారని ఆరోపించడం సరైనది కాదని మీరేం కోరారు, ఏమి ఇవ్వలేదో చెప్పాలనా న్నరు. పట్టణాల అభివృద్ధికి రూ.10 లక్షల కోట్లు కేటాయించారని రాజ్యాంగం ప్రకారం తెలంగాణకు కూడా వర్తిస్తుందన్నారు. కస్టమ్స్ డ్యూటి తగ్గి ంపుతో వెండి, బంగారం ధరలు తగ్గాయని, నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకు, ఉపాధి పెంచేందుకు వ్యవసాయరంగం మెరుగయ్యేందుకు బిజెపి ప్రభుత ్వం కట్టుబడి ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీపై వ్యతిరేకతతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రాంతీయ పార్టీలు జాతీయ సమైక్ యతకు గొడ్డలి పెట్టన్నారు. రాష్ట్రంలో పాలకులు మారినా రైతుల తలరాతలు మారలేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు నిధులు కేటాయించి తెలంగాణకు మొండి చేయి చూపించారని ప్రాంతాల వారీగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చినప ఒక్క హామీని సక్రమంగా అమలు పరచలేదన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రూ.500లకు గా ్యస్ సిలిండర్, ఎకరాకు రూ.15 వేలురైతు భరోసా తదిత ర 6 గ్యారంటీలతోపాటు 100 హామీల అమలు కోరుతూ ఈనెల 27 నుండి ఆగస్ట్ 15 వరకు దశలవారీగా పోరాటాలు నిర్వహిసా ్తమన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, నేరేడుచర్ల పట్టణ అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, మండల అధ్యక్షులు పార్తనబోయిన విజయ్‌కుమార్ యాదవ్, పాలకవీడు మండల అధ్యక్షులు గుండ్రెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, కొణతం నాగిరెడ్డి, పల్లెపంగ వీరబాబు, జూలూరి అశోక్, తాళ్ల నరేందర్‌రెడ్డి, కడారి ఎల్లయ్య, బైరెడ్డి బకి ్రరెడ్డి, అంబటి నాగేశ్వరరావు, మంద లాజర్, చింతలచెరువు సతీష్, కాల్వ సైదులు, నాగయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, నరినాయక్, కొణతం కిరణ్‌దేవి రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీని తనిఖీ చేసిన కలెక్టర్

*ప్రభాతవార్త, సూర్యాపేట:*



ప్రభుత్వ పాఠశాలలో విద్యతో ఇతర రంగాలలో కూడా నైపుణ్యత సాధించేలా భోదించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం ఇమాంపేటలోని కస్తూర్భ గాంధీ బాలికల విద్యాలయంను బుధవారం జిల్లా కలెక్టర్ డైనింగ్ ఏరియా, తరగతి గదులు ఆకస్మికంగా సందర్శించారు. అటెండెన్స్, రిజిస్టర్‌ను పరిశీలించారు. తరగతి గదులను పరిశీలిస్తూ తొమ్మిదవ, పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. విద్యబోధన తీరును, అదనపు క్లాసుల గురించి, మేను ప్రకారం భోజనానికి సంబంధించి పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. పిల్లల అవసరాలను, ఆటస్థలం, ప్రహరి గోడ, అదనపు తరగతి గదుల గురించి, ఇతర అవసరాలను కలెక్టర్‌కు ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు దుర్గాభవాని, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్మితా సబర్వాల్‌పై చట్టపరంగా కేసులు నమోదు చేయాలి

## -బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్

*రాజాపేట ప్రభాతవార్త:*



దివ్యాంగుల పట్ల అనుచితమైన వాక్యాలు చేసి దివ్యాంగులను అవమానించిన బాధ్యతాయుతమైన ఐఎఎస్ అధికారి స్మితా సబర్వాల్‌పై చట్టపరంగా చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని డిమాండ్ చచేస్తూ బుధవారం రాజాపేట మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఐ నాగుల్ల ఉపేందర్ యాదవ్‌ని కలిసి బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. దివ్యాంగుల పట్ల స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని, అదేవిధంగా దివ్యాంగులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దివ్యాంగుల సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు ఇప్పల రమేష్ మాట్లాడుతూ.. దివ్యాంగులను అవమానపరిచిన స్మితా సబర్వాల్‌పై దివ్యాంగుల హక్కుల చట్టాల ప్రకారం చట్టపరంగా కేసులు ఏనమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు పత్రం అందజేసిన వారిలో వికలాంగుల హక్కుల సంఘం నాయకుడు ధార రాజు, ప్రజా సంఘాల నాయకులు జెల్ల మహేదవ్, దాసరి జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ నీటితో చెరువులను నింపాలి

*నేరేడుచర్ల జూలై 24 ప్రభాతవార్త*



నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నీటితో ఎడమ కాలువ ఆయకట్టు గ్రామాల్లోని చెరువులను నింపాలని తెలంగాణ రైతు సంఘం మాజీ జిల్లా ఉప ాధ్యక్షుడు సుంకర క్రాంతి కుమార్ బుధవారం డిమాండ్ చేశారు. సాగర్ ఆయకట్టు ప్రాం తాల్లోని గ్రామాల్లో చెరువులు పూ ర్తిగా ఎండిపోయాయని, గ్రామాల్లో బోర్లు, బావులు నీటిమట్టం పూరి ్తగా పడిపోయి ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని, అరకొర వర్షాలు వస్తున్న చెరువుల్లోకి చుక్క నీరు రావడం లేదని ఇంటి అవసరాలకు వాడుకునే నీరు సైతం ఇబ ్బంది పడుతున్న ప్రజల కోసం సాగర్ నీటితో ఊర చెరువులను నింపితే గ్రామాల్లో నీటి ఊట నిల్వలు పెరిగి ప్రజలకు, జంతుజాలాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇప్పటికే తాగునీటి అవసరాల కోసం ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తున్నప్పటికీ గ్రామాల్లో ఉన్న పరిస్థితులు అర్థం చేసుకోకుండాకేవలం కొన్ని ప్రాంతాలకే నీటిని పరిమితం చేయడం సరైంది కాదని, నేరేడుచర్ల మండలంలోని పలు గ్రామాల్లో ఇబ్బందులను పరిశీలించి గ్రామ ఊర చెరువులనువెంటనే నింపాలని కోరారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు పంపిణీ

*నేరేడుచర్ల జూలై 24 ప్రభాతవార్త*




నేరేడుచర్ ్ల మండలంలోని చిల్లేపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ జోన ్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి సహకారంతో నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని నిరుపేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెను ్నలను, పెన్సిళ్లను సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ విద్యార్థులకు ఉచితంగా అందజేస్తుందని అన్నారు. విద్యారంగంలో తెలివైన నిరుపేద విద్యార్థులకు తగిన ఆర్థిక సహాయాన్ని కూడా అందిసు ్తందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మూలగుండ్ల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి జూలై 24 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ క్యాక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్య లు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించిన రాజీవ్ సాగర్

*నేరేడుచర్ల జూలై 24 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యులు ఏసుమల్ల వెంకటయ ్య కుటుంబాన్ని బుధవారం మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ పరామర్శించారు. ఆర్ఎంపి ఏసుమల్ల వెంకటయ్య నిరుపేదలకు ఉచిత వైద్యం అందించారని కొనియాడారు. ఆయన మృతి చెందటం చాలా బాదాకరమని మృతికి ప్రగాడ సంతాపాన్ని తెలియజేస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్, ప్రణయ్‌కుమార్, పెద్దపంగ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




# వరి నాట్లు వేసి బిజెపి నాయకుల నిరసన

...రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని డిమాండ్

...బిజెపి పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్

*చండూరు,24జులై,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీలో ఆగిన రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బిజెపి చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బిజెపి ఆధ్వర్యంలో బుధవాంర కస్తాల చౌరస్తాలో రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిలో వరి నాట్లు వేసి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు కావస్తున్నా రోడ్డు పనులు పూర్తి చేయక పోవడం బాధాకరమైన విషయం అన్నారు. కేవలం సమీక్షల పేరుతో కాలం వెల్లదీస్తున్నారుతప్ప పనులు పూర్తి చేయడంలో చిత్తశుద్ధి కనబరచడం లేదని అన్నారు.గతంలో కూడా బిజెపి ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని ఆర్డివోకు ప్రజావాణిలో ఫిర్యాదు ఇచ్చామని,ఐనప్పటికీ పనులు పూర్తి చేయకపోవడంవల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని లేదంటే బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు



సోమ నరసింహ, రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, భూతరాజు శ్రీహరి, అన్నపర్తి యాదగిరి, రావిరాల శ్రీనివాసులు,చిలుకూరి అశోక్, తిరందాసు దామోదర్ ,ఇరిగి ఆంజనేయులు,సోమ శంకర్,తడకమల్ల శ్రీధర్, చనగాని శేఖర్, తిరందాసు శ్రీను, పేర్ల గణేష్, దోటి శివ, భూతరాజు స్వామి, కటికం నరేష్,గండు శ్రీకాంత్, భూతరాజు వేణు,చిట్టిప్రోలు వెంకటేశం, గండూరి మల్లేష్, భూతరాజు రామకృష్ణ, కోమటి ఓంకారం,తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

*మర్రిగూడ,24జులై,ప్రభాతవార్త:*



మర్రిగూడ జెడ్పీహెచ్ఎస్‌లో పదోన్నతి పొంది బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో ఆత్మీయ, వీడ్కోలు సమావేశం బుధవారం నిర్వహించి వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు పాఠశాలకు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మర్రిగడూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.బుచ్చయ్య,సీనియర్ ఉపాధ్యాయులు కళా శ్రీనివాస్, ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు నీరుడు అంజయ్య,ఉపాధ్యాయులు మాస బాలరాజు,కృష్ణారెడ్డి,సుమనాదేవి, వేదవీతీఇ,హైమవతి,పాల్గొన్నారు.

## కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశాజనకం

...ఐఏఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఇస్కిళ్ల మహేందర్



**మర్రిగూడ,24జులై,ప్రభాతవార్త:** 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మాలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ సామాన్య ప్రజలకు నిరాశ కలిగించిందని అఖిల భారత సమాఖ్య మండల కార్యదర్శి ఇస్కిల్ల మహేందర్ అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కార్పోరేట్ పన్నులు భారీగా తగ్గించబడ్డాయని, కానీ వ్యవసాయ ఉత్పత్తులకు ఎంఎస్‌పి చట్టపరమైన హామీ ఇప్పటికీ సుదూర కలగానే మిగిలిందని వాపోయారు వ్యవసాయం, విద్యారంగానికి నిధులు తక్కువగా కేటాయించారని ,ఐదేళ్లలో లక్షల మంది యువతకు ఉపాధి గురించి వాగ్దానాలు స్కిల్ ఇండియా విఫలమైనట్లు చూపుతుందని అన్నారు.మోది హామీ మాటలకే పరిమితం అయ్యిందని విమర్శించారు.మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకానికి బడ్జెట్‌లో పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగిందని,ఇటీవల వరుస ప్రమాదాలు జరిగినా బడ్జెట్‌లో రైల్వే భద్రతగురించి ప్రస్తావించలేదన్నారు.ఈ బడ్జెట్ యువత,విద్యార్థి,ప్రజా వ్యతిరేకమని కేవలం బాజపా కార్పోరేట్ మాస్టర్లకు మాత్రమే ఉపయోగపడుతుందన్నారు.

## ఘనంగా మాజి మంత్రివర్యులు కెటిఆర్ జన్మదిన వేడుకలు

*చండూరు,24జులై,ప్రభాతవార్త:*



చండూరు పట్టణ కేంద్రంలో తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , తెలంగాణ తొలి ఐటి శాఖ మంత్రి,ప్రస్తుత సిరిసిల్ల శాసన సభ్యులు కల్వకుంట్ల తారక రామారావు 48వ జన్మదిన వేడులను పురస్కరించుకొని బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చండూరు టౌన్ ప్రెసిడెంట్ కొత్తపాటి సతీష్,మాజి ఎంపిపి తోకల వెంకన్న, కౌన్సిలర్లు అన్నెపర్తి శేఖర్,గుంటి వెంకటేశం, కోడి వెంకన్న,శిరంశెట్టి శ్రీధర్‌బాబు, బొడ్డు సతీష్,సుదర్శన్, వెంకన్న,ఇడికోజు నాగరాజు,పున్న సైదులు, గండూరి నగేష్, ఇరిగి రామన్న,భూతరాజు వెంకన్న,ఇరిగి రామకృష్ణ, రాపోలు జగదీష్,జాల వెంకన్న,నరేష్, అబ్దుల్,రాపోలు వెంకటేశం, రమేష్,గణపతి, దశరథ,యాదగిరి,గణి,శివ,తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్ జన్మదిన వేడుకలు

*మర్రిగూడ,24జులై,ప్రభాతవార్త:*



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజి మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను బుధవారం మర్రిగూడ బిఆర్ఎస్ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో మాజి ఎంపిని మోహన్‌రెడ్డి,మాజి మారెనకట్ చైర్మన్ జగన్,రైతుబంధు సమితి మాజి అధ్యక్షులు బచ్చు రామకృష్ణ,బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్,శంకర్, సింగిల్‌విండో చైర్మన్ పందుల కటుకూరి వెంకటేష్ ,యాదయ్య,వెంకట్,రమణారెడ్డి, నరసింహ,నల్ల యాదయ్య,గేష్,చెరుకు శ్రీరాములు,వెంకటయ్య,మల్లేష్,మైపాల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి,గోపి నాయక్,పాల్గొన్నారు.

## భారతి కళాశాల విద్యార్థుల అద్భుత ఫలితాలు

*చింతపల్లి,24జులై,ప్రభాతవార్త:*

ఈ నెల 22న మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ రెగ్యులర్, సెమిస్టర్ ఫలితాల్లో భారతి డిగ్రీ కళాశాల మాల్ టౌన్‌లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ సూదిమోని హన్మంతు యాదవ్ తెలిపారు.వివిద విభాగాల్లో అత్యుత్తమ ఫలితాలతో 9 జిపిఏపైగా సాధించిన బిఎస్సీ విద్యార్థులు ఎరుకలి రేణుక,కీలుకత్తుల ప్రేమలత,కర్నాటి ప్రత్యుష, సిహెచ్ శృతి, గాదె జ్యోతి,గడ్డం చామంతి,గడేలా స్వాతి, అదే విదంగా బిఎస్సీ నుండి రౌత్ శిరీష,శీలం శ్రీజా,బికాం నుండి ఫరాత్, పచ్చిపాల పవన్,,8 జిపిఏతో ఏలూరి ప్రసాద్,స్వామి,అంజలి, లక్ష్మి,దీపికలు మంచి ఫలితాలు సాధించి కళాశాలకు మంచి పేరు తెచ్చారని విద్యార్థులను అభినందిస్తూ కళాశాల యాజమాన్యం ఆనందం వ్యక్తం చేశారు.భారతి అంటే నమ్మకం-భారతి అంటే విశ్వాసం అని,భారతి కళాశాల నమ్మకాన్ని నిలబెట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ ఎస్.హనుమంతు యాదవ్,డైరెక్టర్ ఎస్.ధనలక్ష్మి, అధ్యాపకులు ఎం.గిరిప్రసాద్,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పచ్చిపాల నరసింహ, వి.రమేష్, జంగయ్య, సిహెచ్ వెంకటేష్,ఏడుకొండల్, లక్ష్మయ్య,కళాశాల అద్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొని మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.




## అమ్మ మాట, అంగన్వాడీ బాట

...అంగన్వాడీల బలోపేతమే లక్ష్యం

*మర్రిగూడ,24జులై,ప్రభాతవార్త:*



అంగన్వాడీల బలోపేతమే లక్ష్యంగా బుధవారం అమ్మ మాట, అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మర్రిగూడ మండలం కొండూరు గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద అంగన్వాడీ టీచర్లు,సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా 3సంవత్సరాలు నిండిన చిన్నారులను అంగన్వాడీ సెంటర్‌లకు పంపాలని తల్లులను కోరారు.అంగన్వాడీ సెంటర్‌లో చిన్నారులకు ఆటపాటలతో ఇంగ్లీష్ విద్యాబోధన అందించడం జరుగు తుందని తల్లిదండ్రులకు వివరించారు.ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నామని చిన్నారుల తల్లులు అంగన్వాడీలను సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం వనమహోత్సవంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,సూపర్వైజర్ యశోద, అంగన్వాడీ టీచరన శోభ,సుమ భావన సంఘాల సభ్యులు,చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర డిగ్రీ విద్యార్థుల ప్రభంజనం

*చింతపల్లి,24జులై,ప్రభాతవార్త:*



మహాత్మాగాంధీ యూన్నివర్సిటీ వెలువర్చిన డిగ్రీ ప్రథమ, ద్వితీయ ,తృతీయ ఫలితాలలో చింతపల్లి మండలం మాల్ గోడకొండ్ల ,వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. గుర్రం దివ్య9.76 బిజెడ్‌సి టాపర్‌గా నిలిచారు. నూకల ప్రేమలత బికాం కంప్యూటర్ టాపర్ 9.56,దోరపల్లి అఖిల 9.52 బిఎస్సీ, ఎంపిసిఎస్, టాపర్, బోడ పుష్పలత 9.25బిఏ టాపర్‌గా నిలిచారు.ఈ సందర్భంగా కాలేజి యాజమాన్యం ప్రిన్సిపల్అండ్ కరస్పాండెంట్ అంబటి జయపాల్‌రెడ్డి కళాశాల సిబ్బంది నరసింహ,మహేష్,పలువురు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

## ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

*మిర్యాలగూడ, జూలై 24 ప్రభాతవార్త*

ఇందిర మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అందించే సహకారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొనిప్రగతి పథంలో పయనించాలని జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచందర్ అన్నారు. బుధవారం అడవిదేవులపల్లి మండల పరిషత్‌కార్యాలయ అవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఇందిర మహిళ శక్తి కార్యక్రమాల తీరుపైమండల మహిళల సమైఖ్య సభ్యులతో సమావేశాన్ని నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పూర్ణచందర్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. నిరంతరం పొదుపు అప్పు చెల్లింపు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహణ ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధిస్తారన్నారు. అలాగే మహిళా సంఘాల అర్థిక కార్యక్రమాలతో పాటు విద్య, అరోగ్యం వంటి సామాజిక అంశాలపై చర్చించి సభ్యులకు అవగాహన కల్పించాలని కోరారు. మండల పరిధిలోని ప్రాథమిక వైద్య అరోగ్య కేంద్రాన్ని సందర్శించి డాక్టర్, సిబ్బంది, హాజరురిజిస్టర్, రోజువారి ఓపి నమోదును పరిశీలించారు. అనంతరం కేసుల విషయంలో చర్చించి ప్రస్తుతం అసుపత్రిలో ఉన్న రోగులతో మాట్లాడి ఏ విధంగా డాక్టర్లుఅందుబాటులో ఉంటున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ



సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధ సంస్థ అధికారి నాగారెడ్డి మాట్లాడుతూ ఇందిరా మహిళశక్తి కార్యక్రమాలద్వారా జిల్లాలో 13 రకాల కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. బ్యాంక్ ద్వారా నూతన వ్యాపారాల కల్పనకు గేదెలు, పెరటికోళ్ల పెంపకానికి, ఫుడ్ ప్రోసెసింగ్‌యూనిట్ల కల్పన వంటి కార్యక్రమాలకు రుణాలు అందించేందుకు కృషి చేస్తున్నామని, వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఇందిరా మహిళాశక్తి కార్యక్రమం ద్వారా మండలంలో స్వయం సహాయక సభ్యులు ఏర్పాటు చేసుకున్న నూతన వ్యాపారాలను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ అదనపు పిడి శారద, ఎంపిడిఓ పి.కరుణాకర్‌రావు, ఎపిఎం శేషన్న, ఇంచార్జి ఎస్ఐ శేఖర్, సిసి విజయకుమారి, ఎపిఓ సూర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.




# మేళ్లచెరువు నాయబ్ తహసిల్దార్‌గా శ్రీధర్‌నాయక్

*మేళ్లచెరువు జూలై 24 ప్రభాతవార్త*







స్థానిక తహసిల్దార్ కార్యా లయంలో బుధవారం నూతనకల్ నుంచి బదిలీపై వచ్చిన ఎల్.శ్రీధర్ నాయక్ నాయబ్ తహసిల్దార్‌గా బాధ్ యతలు చేపట్టారు. కోదాడ నుం చి బదిలీపై వచ్చిన మహ మ్మద్ మోషన్‌బాబా, హుజూర్‌నగర్ నుంచి బదిలీపై వచ్చిన సుశీల మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లుగా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తు న్న నాయబ్ తహసిల్దార్ నాగేశ్వరరావు కోదాడ సివిల్ సప్లయ్స్ డిటిగా బదిలీ అయ్యారు. ఇక్కడ పని చేస్తున్న మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు గార్లపాటి వాసుదేవ రావు చింతలపాలెంకు, మంత్రిప్రగడ శశిధర్ కోదాడకు బదిలీ అయా ్యరు. నూతనంగా వచ్చిన ముగ్గురు అధికారులు బాధ్యతలు చేపట్టిన కార్య క్రమంలో తహసిల్దార్ జ్యోతితోపాటు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సిత్మాసబర్వాల్ వ్యాఖ్యలు సరైంది కాదు

## దివ్యాంగ రాష్ట్ర నాయకులు

*మిర్యాలగూడ, జూలై 24 ప్రభాతవార్త*

దివ్యాంగులను ఐఎఎస్‌లుగా నియమించడం పట్ల ఏమి ప్రయోజనం ఉండదంటూ ఐఎఎస్ సిత్మాసబర్వాల్ వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని మిర్యాలగూడ దివ్యాంగ జేఏసి నాయకులు, తెలంగాణ రాష్ట్ర దివ్యాంగ ఫెడరేషన్ అధ్యక్షులు కోల సైదులుముదిరాజ్, దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్రనాయకులు ధైద శ్రీకాంత్‌లు అన్నారు. బుధవారం స్థానిక ఎన్ఎస్‌పి క్యాంపులో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ దివ్యాంగురాలైన బాలాలతఐఎఎస్ సాధించడమే కాకుండా కోచింగ్ సెంటర్ ద్వారా ఇతరులను ప్రోత్సహిస్తుందన్నారు. స్టీఫెన్ హాకింగ్, హెలెన్ కెల్లర్, లూయిస్, బ్రెయిలీలు అపర మేధావులన్నారు.అమెను ఉద్యోగం నుండి తప్పించి న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో



విహెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ అహ్మద్‌ఖాన్, దివ్యాంగ సంఘం నాయకులుఎంఎ సలీం, తాళ్లపల్లి సురేష్, పోలగాని వెంకటేష్‌గౌడ్, రాచూరి సైదులు, గుగులోతు మధన్, లక్ష్మినారాయణ, పద్మ, సింగు రాంబాబు, భారతమ్మ, నసీరోద్దీన్‌బాబా, సత్యనారాయణ, హరిబాబు, జానీ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో గ్రాఫర్ల సంక్షేమం కోసం కృషి

*మిర్యాలగూడ, జూలై 24 ప్రభాతవార్త*



ఫోటో గ్రాఫర్ల సంక్షేమం కోసం అసోసియేషన్ కృషి చేస్తుందని మిర్యాలగూడ డివిజన్ ఫోటో వీడయో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గంధం నాగరాజు,పందిరి లక్ష్మణ్, నాగార్జునలు పేర్కొన్నారు. బుధవారం మిర్యాలగూడలో జరిగిన డివిజన్‌స్థాయి ఫోటో, వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశంలోవారు పాల్గొని మాట్లాడుతూ ఫోటోగ్రఫీకి సంబంధించిన కెమెరాలు ముడిసరుకుల రేట్లు పెరిగినందున ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ రేట్లు పెంచడం జరిగిందన్నారు.సభ్యులంతా అసోసియేషన్ నిర్ణయాన్ని పాటించి ఐక్యతతో అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి పురం జానయ్య, ఉపాధ్యక్షుడు రాజశేఖర్, బ్రహ్మం, శ్రీనివాస్‌రెడ్డి, మనోహర్, వసంతాచారి, మధు, శంకర్, బిక్కన్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

# అంకిభావంతో పనిచేసినప్పుడే ప్రత్యేక గుర్తింపు

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

*మిర్యాలగూడ, జూలై 24 ప్రభాతవార్త*



ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసిప్పుడే విద్యార్థుల మనసులో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రావూరి బాలు,ప్రధానోపాధ్యాయులు రూప్‌సింగ్‌లు అన్నారు. మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు నాగవెల్లి ఉపేందర్, అనూజ, గీత, హరిణిలను బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.వెంకటేశ్వర్లు, మారోజు వెంకటేశ్వర్లు, రేణుక, వెంకట్‌రెడ్డి, గులాం, అహ్మద్, విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన రైతులు రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలి

## -మిర్యాలగూడ ఎడిఎ పోరెడ్డి నాగమణి

*మిర్యాలగూడ, జూలై 24 ప్రభాతవార్త*



జూన్ 28 వరకు పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన, లేక గతంలోనే పట్టాదారు పాస్‌పుస్తకాలు పొంది రైతు భీమా పథకానికి దరఖాస్తులు చేసుకోని అర్హులైన రైతులు అగస్టు 5లోగా దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు పోరెడ్డి నాగమణి అన్నారు. బుధవారం స్థానికంగా అమె మాట్లాడుతూ 14 అగస్టు 1965 నుండి 14 అగస్టు 2006 మధ్యలో జన్మించి18-59 సంవత్సరాల మధ్య వయసు గల రైతులు అవసరమైన ధృవపత్రాలతో సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారికి స్వయంగాదరఖాస్తు సమర్పించాలన్నారు. నామిని మైనర్ అయితే(18 ఏళ్లలోపు) నియమిత మేజర్ దరఖాస్తు సమర్పణ సమయంలో సంబంధితవ్యవసాయ విస్తరణాధికారి సమక్షంలో దరఖాస్తుపై సంతకం చేయాలన్నారు. గతంలో రైతు భీమాకు దరఖాస్తు చేసుకున్న వారు నామిని చనిపోయిన,భీమా పథకంలో మర్పులు చేర్పులకు ఈనెలాఖరి వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. డివిజన్ వ్యాప్తంగా 3,220 మంది రైతు భీమా దరఖాస్తులకుఅర్హత ఉందని, వారందరూ నిర్ణీత సమయంలో ఒక దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# రైతు రుణమాఫీపై అపోహలు వద్దు

## జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్

*మిర్యాలగూడ, జూలై 24 ప్రభాతవార్త*

పంట రుణాలు తీసుకున్న రైతులు రుణమాఫీపై అపోహలు పడాల్సిన అవసరం లేదని, రేషన్‌కార్డు ప్రామాణికం కాదని జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయిశ్రవణ్‌కుమార్ అన్నారు. బుధవారం దామరచర్ల మండల రైతువేదికలో రైతురుణమాఫీ పై ఉన్న అపోహలను తొలగించేందకు రైతులతో ఏర్పాటు చేసినస మావేశంలో అయ న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు సిద్ధం చేసిందన్నారు. డిసెంబర్ 12,2018 నుండి9 డిసెంబర్ 2023 వరకు వ్యవసాయ రుణాలు పొందిన రుణానికి మాఫీ లభిస్తుందన్నారు. రుణమాఫీ పొందిన రైతులందరు సంబంధిత బ్యాంకులకు వెళ్లిరెన్యువల్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బి.కళ్యాణ్‌చక్రవర్తి, ఎఈఓలు పార్వతి, రమేష్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## రాజాపేటను సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారిని అనురాధ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలాన్ని జిల్లా వ్యవసాయ అధికారిని అనురాధ ఆకస్మికంగా సందర్శించారు. రైతు వేదికలో కొనసాగుతున్న రైతు బీమా గురించి దరఖాస్తుల విషయంపై వ్యవసాయ అధికారిని మాధవి ఇతర వ్యవసాయ విస్తరణ అధికారులతో మాట్లాడారు. నిర్వాణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో బీమా చేసుకుని మార్పులు చేర్పుల కోసం ఈనెల 30వ తేదీ వరకు బీమా దరఖాస్తు చేసుకోనే వారు ఆగస్టు 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పీఎసిఎస్ బ్యాంకులో రైతు రుణమాఫీ విషయంపై సీఈవో సిల్వర్ చంద్రశేఖర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. రెన్యువల్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏవో మాధవి, ఏఈఓ అంజయ్య, ప్రణీత భవ్యత, వినీత తదితరులు ఉన్నారు.

## మత్తు పదార్ధాలపై విద్యార్ధులకు అవగాహన

కొండమల్లేపల్లి, జూలై 24 ప్రభాతవార్త:



మత్తు పదార్ధాలపై బుధవారం మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల మెటిలా ్డ హైసూ ్కల్ విద్యార్ధులకు కొండమల్లేపల్లి సర్కిల్ సీఐ ధనుంజయ, ఎస్ఐ ముత్యాల రామూ ్మర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ ధనుంజయ మాట్లాడుతూ విద్యార్ధులు సెల్‌ఫోన్‌లకు, మత్తు పదార్ధాలకు అలవాటై ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని విద్యార్ధులకు సూచించారు చదువుపై దృష్టిసారించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విద్యార్ధులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## గోడ పత్రిక ఆవిష్కరణ

పెద్దవూర, జూలై 24 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆవరణలో జూలై 26,27,28న కేబీఆర్ కనె ్వన్షన్ ఎల్బీనగర్ హైదరాబాద్‌లో జరుగు ఫోటోఎక్స్పో పోస్టర్‌ను తహసీల్దార్ సరోజ పావని చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ మండలాధ్యక్షుడు బొడ్డు వెంకట్, ఫోటో గ్రాఫర్స్ శ్రీను, రామంజి, రాజు, అంజి, నాగేశ్వర్‌రాఉవ, వర్మ తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని మహిళ మృతి

కొండమల్లేపల్లి, జూలై 24 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని చౌరాస్తాలో లారీ ఢీకొని రామునిగుండ్ల తండాకు చెందిన రమావత్ చిన్ని అక్కడికక్కడే మృతి చెందింది. ఎస్ఐ ముత్యాల రామూ ్మర్తి తెలిపిన వివరాల ప్రకారం రామునిగుండ్ల తండాకు చెందిన రమావత్ చిన్ని దర్వేశిపురంలో జరుగుతున్న బంధువుల శుభకార్యానికి వెళ్లేందుకు మల్లేపల్లి చౌరస్తాకు వచ్చి రోడ్డు దాటుతుండగా దేవరకొండ వైపు నుండి వస్తున్న అతివేగంగా వచ్చిన లారీ ఆమెను ఢీకొనడంతో చిన్ని తలకు తీవ్ర గాయాలై చనిపోయిందని తెలిపారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## వికసిత భారత్ లక్ష్యానికి తగినట్లుగా బడ్జెట్

రాజాపేట ప్రభాతవార్త:



కేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2047 కల్లా వికసిత భారత్ అనే లక్ష్యానికి తగినట్లుగా రూపకల్పన జరిగిందని రాజాపేట మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు అన్నారు. బుధవారం రాజాపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అన్ని వర్గాల, అన్ని ప్రాంతాల వారికి సంతోషం, న్యాయం కలిగే విధంగా బడ్జెట్ ఉందన్నారు. 9 రంగాలకు ప్రాధాన్యం, 9 ప్రధాన అంశాల ఆధారంగా బడ్జెట్ రూపొందడం జరిగిందని ఆయన వివరించారు. అన్నదాత, పేదరికం, యువత, మహిళలకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇవ్వడం గర్వించదగ్గ విషయమని, దేశం మరింత అభివృద్ధి చెందిందుకు ఈ బడ్జెట్ ఎంతో దోహదపడుతుందని దాచేపల్లి రాజు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల ప్రమాద రహిత వారోత్సవాలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట డిపోలో బుధవారం ప్రమాద రహిత వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా డిటిఓ భువనగిరి సాయి కృష్ణ పాల్గొని డ్రైవర్స్, ఉద్యోగస్తులందరికీ ప్రమాదాలు జరగకుండా తగిన సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ బి.శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్, అసిస్టెంట్ ఇంజనీర్ హనుమ నాయక్, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

మద్దిరాల, జూలై 24 ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. మద్దిరాల మండల ముదిరాజ్ సంఘాల నాయకులు, జిల్లా నాయకుడు బీఎస్ ముదిరాజ్, వెలుగు వెంకన్న, బీసు క్రిష్ణా, పులుగుజ్జు సుధాకర్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## హిజ్రాలు డబ్బులు వసూలు చేస్తే చర్యలు

కొండమల్లేపల్లి, జూలై 24 ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి పట్టణంలో హిజ్రాలు షాపుల వద్ద ఫంక్షన్‌హాల్‌లో శుభకార్యాల వద్ద ఇండ్ల వద్ద జరిగే కార్యాల వద్ద ప్రజలను ఇబ్బంది పెట్టి డబ్బులు వసూలు చేస్తే అలాంటి హిజ్రాలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో హిజ్రాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారిని హెచ్చరించారు. మండల ప్రజలను హిజ్రాలు ఎవరైనా ఇబ్బంది పెడితే స్థానిక పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు.






## పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ

### రికార్డుల సీజ్

త్రిపురారం,24జులై,ప్రభాతవార్త:



మండలంలోని దుగ్గేపల్లి,కంపసాగర్ గ్రామ పంచాయతీలలో గ్రామ పంచాయతీ అభివృద్ధి కొరకు కేటాయించిన వివిద రకాల పద్దులకై మంజూరు అయిన నిధులు దుర్వినియోగం అయ్యాయనే ఆరోణలపై బుధవారం ఆయా గ్రామపంచాయతీలలో మిర్యాలగూడ డివిజనల్ పంచాయతీ అధికారి మైనేని రాఘవరావు విచారణ చేపట్టారు. ఆర్‌టిఐ పర్యవేక్షణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు నారాబత్తుల అనంతచారి ఇన్చార్జ్ ఎంపివో కోడి రెక్క రాజేందర్‌తో కలిసి రికార్డులను పరిశీలించి వంగ్మూలాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టైపిస్ట్ గులాం అలీ,పంచాయతీ కార్యదర్శులు కంచి రమేష్,పులి మధన్‌మోహన్ ,ఆవుల మమత,ఝాన్సీ ,తదితరులు ఉన్నారు.

## కెటిఆర్ జన్మదిన వేడుకలు

త్రిపురారం,24జులై,ప్రభాతవార్త:



భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు,సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి,పార్టీ మండల మాజి అధ్యక్షులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి,మాజి ఎఎంసి చైర్మన్ కామర్ల జానయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు పండ్లు ,మిఠాయిలను పంపిణి చేశారు. అనంతరం వారుమాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఐటి,పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రిగా విశేష సేవలనుంచిరాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిటిసి మజ్జిగపు వెంకట్‌రెడ్డి, నాయకులు బైరం కృష్ణ,దస్తగిరి,కాంతారావు,నగిరి శ్రీను,వెంకన్న,యాదయ్య,సయ్యద్, నాగుల మీరా,తదితరులు ఉన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్యతో కలిసి జిల్లా ఏరియా హాస్పిటల్‌లో పండ్ల పంపిణీ చేశారు. అనంతరం జిల్లా పార్టీ ఆఫీసులో కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు, కార్యదర్శి ఏవి కిరణ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, అతికం లక్ష్మీనారాయణ, ఓం ప్రకాష్ పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల సంస్థగత నిర్మాణం చేపట్టాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవనంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అనుబంధ సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సంస్థాగత నిర్మాణం గ్రామగ్రామాన చేపట్టి, జెండా గద్దెలు నిర్మించి, జెండా ఆవిష్కరణ చెయ్యాలన్నారు. 30 యేండ్ల వర్గీకరణ పోరాటం చివరి దశకు వచ్చామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, జిల్లా నాయకుడు దుబ్బవ దానయ్య, ఎంజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఉదరి శ్యామ్, ఎంఈఎఫ్ జిల్లా కన్వీనర్ ఇంజ మహేష్,



బిబినగర్ మండల అధ్యక్షుడు మద్దూరి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి ఆర్యవైశ్య భవనం నూతన కార్యవర్గ సభ్యులను అభినందించన డాక్టర్ వంగపల్లి

ఆలేరు ప్రభాతవార్త:

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం రేణుకా మాత ఆశ్రమంలో డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఎన్నికలలో గెలుపొందిన సిద్దిపేట శ్రీ వాసవి ఆర్యవైశ్య భవనం కమిటీ కార్యవర్గాన్ని ఘనంగా సత్కరించి అభినందించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన అయిత బాల రాజేశం గుప్తా మాట్లాడుతూ.. ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి పిలుపుమేరకు శ్రీ వాసవి ఆర్య వైశ్య భవనం సిద్దిపేట కార్యవర్గ సభ్యులతో కలిసి కాచారం కైలాసపురంలోని అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నమని, మూడు దశాబ్దాల కాలం నుండి ప్రతిరోజు అమ్మవారికి నిత్య ధూప దీప నైవేద్యాలు సమర్పించడం వంగపల్లి అంజయ్య స్వామి వైశ్య జాతికి గొప్ప వరం అని తెలిపారు. గత మూడు దశాబ్దాల కాలం నుండి సిద్దిపేట వాస్తవ్యులం దేవాలయానికి అందిస్తున్న విశిష్ట సేవలు ఇకముందు కూడా



కొనసాగుతాయని, అమ్మవారి దేవాలయ ఆవరణలో డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి చేతుల మీదుగా సన్మానించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్యవైశ్య భవనం నూతన ఉపాధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ గుప్త, కోశాధికారి గంప కృష్ణమూర్తి గుప్తా, ఉపాధ్యక్షులు కొత్తూరి అశోక్ గుప్తా, సహాయ కార్యదర్శులు జూలూరు శ్రీనివాస్ గుప్తా, చకిలం రవి, గౌరిశెట్టి దామోదర్ గుప్తా, సోమ దుర్గయ్య గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## దేవాన్ష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, ప్లేట్లు పంపిణీ

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:


విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, ఎంఈఎఫ్ జిల్లా ఇంచార్జ్ ఇంజా మహేష్ పేర్కొన్నారు. యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి ప్రాథమిక పాఠశాలలో దేవాన్ష్ ఫౌండేషన్ చైర్మనన మీస మల్లయ్య, శశికళ ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజనం ప్లేట్లు, నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఫౌండేసన్ సభ్యులను



శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాన్ష్ కుటుంబ సభ్యులు మీస వెంకటేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డమీద పాండురంగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎల్‌హెచ్‌పి నూతన రాష్ట కార్యదర్శిగా రాజేష్ నాయక్ నియామకం

తుర్కపల్లి ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సంధ్య తండాకు చెందిన రాజేష్ నాయక్‌ను ఎల్‌హెచ్‌పిఎస్ నూతన రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయనకు ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్ మాట్లాడుతూ.. లంబడి హక్కుల పోరాట సమితి అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన జాతీయ అధ్యక్షుడు బెల్లయ్య నాయక్ ప్రత్యేకత కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు.

## రాజాపేటలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### -కేక్ కట్ చేసిన బీఆర్ఎస్ అధ్యక్షులు సట్టు తిరుమలేష్

రాజాపేట ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం వేడుకలు బుధవారం రాజాపేటలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో రాజాపేటలో మాత్మ గాంధీ కూడలి వద్ద కేక్ కట్ చేశారు. బాణాసంచా కాల్చారు. మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ చామకూర గోపాల్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ చింతలపూడి భాస్కర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూడి వెంకట్ రామ్ రెడ్డి, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, యువజన విభాగము అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధుల ఫోరమ్ అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

## ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

ఆలేరు ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని బుధవారం పట్టణ కేంద్రంలో స్థానిక ఎస్‌బీఐ బ్యాంక్ ఆవరణం ముందు ఎన్నారై కృష్ణ క్రాంతి తేజ(యూఎస్ఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ హాజరై కేక్ కట్ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేటీఆర్ అష్ట ఐశ్వర్య ఆరు ఆయురారోగ్యాలతో ఎల్లవేళలా సంతోషంగా ఉండాలని, లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, కౌన్సిలర్‌లు బేతి రాములు, పట్టణ సెక్రటరీ జనరల్ కుండే సంపత్, జెల్లీ నర్సింహులు, పీఏసిఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## నేడు 9వ జాతీయ ఓబీసీ మహాసభ గోడపత్రికల ఆవిష్కరణ

ఆలేరు ప్రభాతవార్త:

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు, అమృత్ సర్‌లో ఆగస్టు 7న జరుగు, జాతీయ ఓబీసీ మహాసభ గోడపత్రికలను గురువారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద, 9వ ఓబీసీ జాతీయ మహాసభ గోడపత్రికల ఆవిష్కరణ ఉన్నందున ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి పార్టీలకతీతంగా బీసీ కుల సంఘాల నాయకులు అందరూ హాజరు కాగలరని జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహ స్వామి కోరారు.

## ప్రణాళిక బద్ధంగా చదువుకొని లక్ష్యాన్ని చేరుకోవాలి

భువనగిరి ప్రభాతవార్త:

జిల్లా మహిళా, శిశు, దివ్యంగుల, వయోవృద్ధుల శాఖ జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి పోచంపల్లి మండలము జలాలుపురం కస్తూరిబా గాంధీ పాఠశాలలో బేటీ బచావో బేటీ పడావో కార్యకలాపాలలో భాగంగా గ్రంధాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందుండాలని, పౌష్టిక ఆహారం తీసుకొని రక్తహీనతను తగ్గించాలని, ప్రణాళికబద్ధంగా చదువుకొని లక్ష్యం చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కోఆర్డినేటర్ హర్ష, బృందం భార్గవి, నిఖిత, మనీషా, ప్రత్యేక అధికారి ఇందిర, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# దేశానికి రోల్ మోడల్ నేత కెటిఆర్

## ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 24 ప్రభాతవార్త




తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకొని దేశానికి ఉన్న యువ నేతలకు రోల్ మోడల్ కల్వకుంట్ల తారక రామారావు (కెటిఆర్) అని పలువురు బిఆర్ఎస్ నాయకులు అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రమైన హుజూర్‌నగర్‌లో కెటిఆర్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కెటిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు కెఎల్ఎన్.రెడ్డి, మాజీ జడ్‌పిటిసి కోప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్‌లు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో రెండు సార్లు మంత్రిగా ఈ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిన ఆదర్శనేత కెటిఆర్ అన్నారు. పార్టీ అధినేత కెసిఆర్ అడుగు జాడల్లో నడుస్తూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నాయకులకు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేస్తున్న యువ నాయకుడు కెటిఆర్ అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అబ్దుల్‌నబి, మాజీ సర్పంచ్‌లు గుజ్జుల సుజాత అంజిరెడ్డి, అనెగ్నం శిరీష కొండారెడ్డి, పత్తిపాటి రమ్య నాగరాజు, గల్లా సైదులు, అద్దంకి సైదేశ్వరరావు, నాయకులు పచ్చిపాల ఉపేందర్, చింతకాయల మల్లయ్య, పారేపల్లి నర్సింహారావు, భూక్య చంద్రమౌళి, వీరమల్ల సుందరయ్య, నర్సింహారావు, శ్రీను, ఎస్‌కె.నయిమ్, సత్యనారాయణ, నర్సింహారావు, కర్నె నాగరాజు, ఇట్టిమళ్ల మధు, దుండిగల మల్లేష్, నాగరాజు, వేముల వీరాంజి, గొబ్బి రాము, గోపి, రవి, రాజశేఖర్, జక్కుల వెంకటేష్, పుష్ప, రహీమా, ఉష, భవాని, లక్ష్మి, బాలసైదా, జయరాం, వేముల అఖిల్‌సాయి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా టిఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 24 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండల టిఎస్ యుటిఎఫ్ యూనియన్ మండలస్థాయి సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం సీనియర్ నాయకులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్య క్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆర్.దామోదర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 4 కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 30 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్సీని అమలు చేయాలని, అన్ని పాఠశాలల్లో స్కావెంజర్లు, స్వీపర్లను నియమించాలని కోరారు. మధ్యాహ్న భోజనంలో గుడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న బోజన ఏజెన్సీ కార్మికులకు ఇచ్చే భత్యం పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జహూరే ఆలం, లక్ష్మీకాంత్, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏ.రాజశేఖర్‌రెడ్డి, వి.రామకృష్ణ, చిక్కుళ్ల గోవిందు, బొల్లం వెంకటేశ్వర్లు, పూర్ణచంద్రరావు, సుందర్‌రావు, కె.చంద్రశేఖర్, రణబోతు ప్రభాకర్‌రెడ్డి, రేపాకుల రామకృష్ణ, డి.శ్రీనివాసరెడ్డి, వీరస్వామి, జెట్టి కమల, ఇందిరాల జ్యోతి, బిశ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో దేశ రైతాంగానికి మొండి చేయి

### - తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 24 ప్రభాతవార్త




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దేశ రైతాంగానికి మొండి చేయి చూపించారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎల్లావుల రాములు, ఏఐకెఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు కొప్పోజు సూర్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్‌లు అన్నారు. బడ్జెట్‌లో రైతులకు జరిగిన అన్యాయం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ సిపిఐ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు మెడలో నల్ల కండువాలు ధరించి హుజూర్‌నగర్ పట్టణంలోని ఇందిరా సెంటర్‌లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు, రైతులకు వ్యతిరేకమైన బడ్జెట్‌గా అభివర్ణించారు. 2019-20లో నాటి బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 5.46 శాతం కేటాయించగా ప్రతి సంవత్సరం ఆ శాతాన్ని తగ్గించుకుంటూ నేటి బడ్జెట్‌లో 3.15శాతం మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారని దుయ్యబట్టారు. ముఖ్యంగా మూడవసారి మోడీ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ దేశంలో తమ పాలనలో రైతుల ఆదాయం రెండింతలు అయిందని పేర్కొని బడ్జెట్‌లో మాత్రం కేటాయింపులకు రైతులు పనికిరాకుండా పోయారని విమర్శించారు. ప్రస్తుత బడ్జెట్‌లో వ్యవసాయ కేటాయింపుల తగ్గింపు వల్ల సబ్సిడీలు తగ్గి వడ్డీ రేట్లు పెరుగుతాయని దీనివల్ల రైతులతోపాటు వ్యవసాయ కూలీలు, మధ్య తరగతి కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఉందన్నారు. రైతులు పండించిన పంటల మద్దతు ధరల కోసం ఎన్నో సంవత్సరాలుగా రైతాంగం పోరాడుతున్నా బడ్జెట్‌లో ఆ అంశం ప్రస్తావన లేకుండా పోయిందన్నారు. గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించే ఉపాది హామీ పథకంకు నిధులు తగ్గించి గ్రామీణ పేదరికాన్ని పెంచుతున్న ప్రభుత్వంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం మారిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రూ. 2 లక్షలు రుణమాఫీ చేసినా కేంద్రం అందులో భాగస్వామ్యం కాకపోవడం తెలంగాణ రైతుల పట్ల బిజెపి విధానం కనపడుతుందన్నారు. రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వంపై కార్మికులు, కర్షకులు తిరుగుబాటు పోరాటాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నాయకులు యల్లావుల రమేష్, రైతు సంఘం పట్టణ అద్యక్ష, కార్యదర్శులు మామిడి నర్సయ్య, జక్కుల రమేష్, మామిడి వెంకయ్య, బత్తిని మల్లయ్య, కొట్టు మోహన్‌రావు, యల్లావుల రాము, తురక అంజయ్య, జక్కుల రమణ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు శ్రద్ధగా మొక్కలు పెంచాలి

మేళ్లచెరువు జూలై 24 ప్రభాతవార్త



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ ఆవరణలో బుధవారం జరిగిన వన మహోత్సవ కార్యక్రమాల్లో జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నివారణకు శ్రద్ధగా మొక్కలు నాటాలని, పెంచాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం వేలాది మొక్కలను నాటి శ్రద్ధగా పెంచుతున్న మై హోం ఇండస్ట్రీయస్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమాల్లో ఇండస్ట్రీయస్ ప్రమోషన్ అధికారి భరత్‌రెడ్డితోపాటు పరిశ్రమలోని అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిశుభ్రతను పాటించి దోమలను నివారించాలి

మేళ్లచెరువు జూలై 24 ప్రభాతవార్త

మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో బుధవారం జరిగిన పారిశుద్ధ్యం, గ్రామ పరిశుభ్రత పనులను పరిశీలించిన ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ పుర వీధుల, మురికి కాలువల పరిశుభ్రతను పాటించి, ఇంటి పరిసరాల, పశువుల కొష్టాల పరిశుభ్రతను, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి దోమలను నిర్మూలించాలని, సీజనల్ వ్యాధులను అరికట్టాలని కోరారు. ప్రతిరోజు శానిటేషన్, క్లోరినేషన్ పనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఉషారాణి, కార్యదర్శి ఆకాశపు పవన్‌కుమార్, నాగరాజు, శంభమ్మ, కోటేశ్వరి, రాంరెడ్డితోపాటు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



# నిరుపేద గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలి

మేళ్లచెరువు జూలై 24 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువులో బుధవారం జరిగిన మండలస్థాయి గిరిజన సదస్సులో సంఘ రాష్ట్ర నాయకులు పాండునాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో గల 11లక్షల ఎకరాల పోడు భూములను నిరుపేద గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈనెల 30, 31 తేదీల్లో మఠంపల్లిలో జరుగు గిరిజన చైతన్య సదస్సులో భారీ సంఖ్యలో గిరిజనులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. గిరిజన చైతన్య సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సంఘ ముఖ్య నాయకులు మాలోతు బాలునాయక్, భూక్య పాండునాయక్, తేజావత్ స్వామి, బాణోతు నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు వట్టెపు సైదులు, పెద్దసంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి

## -సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

**వేములపల్లి ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షనమే అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిఆమండ్ చేశారు. బుధవారం వేములపల్లి మండల కేంద్రంలో సీపీఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి అధ్యక్షతన జరిగిన పార్టీ నిర్మాణ మహాసభకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ.. ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, బంజరు భూములు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవరగన సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ వల్లంపట్ల వెంకన్న, గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పుట్టల



రాములు, కార్మిక సంఘం కన్వీనర్ పుట్టల కృష్ణ, వెంకన్న, యశ్వంత్, ధనమ్మ, సైదమ్మ, ఆనందం వెంకటయ్య, సత్యం, యేసు తదితరులు పాల్గొన్నారు.




## మానవత్వం చాటుకున్న శేషాద్రి కుమారుడు

**మోత్కూర్ ప్రభాతవార్త:**

పేద విద్యార్థులకకు సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న శేషాద్రి కుమారులు వెంకటేశ్వర్లు,పరందాములు, సుదర్శన్ల కృషి అబినందనీయమని రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుర్రం లక్ష్మీ నరసింహ రెడ్డి అన్నారు. ప్రాథమిక పాఠశాల అంగడి బజార్లో రాపోలు శేషాద్రి జ్ఞాపకార్థం రాపోలు వెంకటేశ్వర్లు 150 మంది విద్యార్థులకు షూలు, టై బెల్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్షణాసురుడు మాట్లాడుతూ.. పేద విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు విద్యను అభ్యసించడానికి ఇలాంటి దాతల సహకారం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన కొనియాడారు. దాత రాపోలు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శేషాద్రి సతీమణి రాపోలు సుగుణమ్మ, రాపోలు స్వాతి, వైస్



చైర్మన్ గొల్లపల్లి వెంకటయ్య, కమిషనర్ శ్రీకాంత్, పాఠశాల చైర్మన్ జమీల, రిటైర్డ్ ఉపాధ్యాయులు, అభిశెట్టి ఆవిలిమలు, ప్రధానోపాధ్యాయులు ఆర్.రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు హనుమంతు, కె.అరుణా దేవి, బి.లలిత, కే.సౌజన్య, జ్యోతి, అనిత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని నిరసన

**తిరుమలగిరి, ప్రభాతవార్త :**



మండలంలోని తొండ గ్రామంలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని గ్రామవాసులు వార్డుల్లో వర్షానికి ఏర్పడిన బురదల్లో నాట్లు వేసి బుధవారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి, ప్రవీణ్, సురేష్, సోమయ్య, జయమ్మ, వెంకటయ్య, గిరి, శారద, సందీప్, సంజయ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## తోపుచర్ల మాజీ ఉపసర్పంచ్ ఏసోబుమృతి

**మాడ్గులపల్లి ప్రభాతవార్త:**

మాడ్గులపల్లి మండలం ఇసుక బావిగూడెం గ్రామానికి చెందిన ఉమ్మడి తోపుచర్ల గ్రామపంచాయతీ ఉపసర్పంచ్, సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు వల్లపుదాస్ ఏసోబు(80) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తెల్లవారు జామున మృతి చెందడం జరిగింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న సీపీఎం



జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువనేత గడ్డం పురుషోత్తం రెడ్డి(జీపీఆర్), బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మాజీ సర్పంచ్ నిమ్మల గోవిందమ్మ, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, పీఎసిఎస్ మాజీ చైర్మన్ జెర్రిపోతుల రాములు గౌడ్ తదితరులు ఇస్కబావిగూడెం గ్రామంలో వల్లపుదాస్ ఏసోబు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బుధవారం అడ్డగూడూరు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి ఒకరికొకరు పంచుకున్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకొని రాష్ట్రానికి మరిన్ని సేవలు చేయాలని వారు ఆకాంక్షించారు. అంజయ్య, మాజీ మార్కట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్, జెడ్పిటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, నాయకులు మాథాను, ఆంథోని,జనార్ధన్ రెడ్డి, నాగులపెల్లి రవి, పరమేష్ గూడెపు, బాలెంల అరవింద్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మానం

**తిరుమలగిరి ప్రభాతవార్త:**



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మాన సభ ఎంపీపీఎస్ ఎస్సీ కాలనీ తొండ పాఠశాలలో ఘనంగా సన్మానించారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మానం సన్మాన గ్రహీతలు కే.అశోక్ రెడ్డి, ఎం.అనితా కుమారి, ఆర్.మల్లికార్జున్ గౌడ్ ఘనంగా చేశారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి డీ.శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.మురళి, చైర్మన్ మంజుల, గ్రామ పూర్వ విద్యార్థులు వినోద్ రావు, వీ.సోమనారాయణ, ఓ.వెంకన్న, సీహెచ్.పుల్లయ్య, ఉపాధ్యాయులు మంగతాయి, ఆర్.శ్రీనివాస్, జానిబేగం, ఏ.రాములు, ఎస్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**తిరుమలగిరి ప్రభాతవార్త:**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు మున్సిపాలిటీ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ 13వ వార్డు ఇన్చార్జి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కందుకూరి బాబు, నరోత్తమ రెడ్డి, ధూపటి రవీందర్, నాని శీను, అడ్డగుడు చారి, మూల వెంకటరెడ్డి, వేల్పుల లింగయ్య, పత్తిపురం త్రిశూల్, కారుపోతుల నరేష్, శ్రీనివాస్, కొర్ల ప్రవీణ్, పల్లెర్ల గణేష్, చెరుకు గిరి, తిరుమలగిరి మండలం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణకు రక్ష

**మోత్కూర్ ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ మాత్రమే రక్షణ, కాంగ్రెస్, బీజేపీలతో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొంచెం యాకూబ్ రెడ్డి అన్నారు. బుధవారం మోత్కూర్ విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం బడ్జెట్ కేటాయింపులు ఎలాంటి నిధులు కేటాయించకుండా బీజేపీ తీవ్ర అన్యాయం చేసిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా బీజేపీని ఎదిరించే స్థితిలో లేరని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంపీ బలమైన సీట్లు అందిస్తే బీఆర్ఎస్ పార్టీ బీజేపీని గట్టిగా ఎదుర్కొనేదని ఆయన అన్నారు. ఆంధ్రలో చంద్రబాబు నాయుడు, తెలంగాణ రేవంత్ రెడ్డి నరేంద్ర మోడీకి కను సన్నల్లో పనిచేస్తున్నారని అనడానికి బడ్జెట్ కేటాయింపు నిదర్శనం అని అన్నారు

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**మోత్కూర్ ప్రభాతవార్త:**



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో బీఆర్ఎసన పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహఖ అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు పుణ్యబోయిన రమేష్ ఆధ్వర్యంలో కేక్ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పుష్పాక లక్ష్మీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు తీపిరెడ్డి మెగా రెడ్డి, కొనతం యాకోబు రెడ్డి, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షడు జంగ శ్రీను, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మర్రి నఅఇల్, గజ్జి మల్లేశం, మహిళా నాయకులు మల్ల మనిత, కట్ట ఇంద్రజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సైదులు కుటుంబానికి అండగా ఉంటాం

**మాడ్గులపల్లి ప్రభాతవార్త:**

ఆపదలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉండి ఆదకుంటానని ప్రవాస భారతీయుడు, కాంగ్రెసన పార్టీ యువ నాయకుడు గడ్డం పురుషోత్తం రెడ్డి అన్నారు. మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన గీత కార్మికుడు మంగ సైదులు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడం జరిగింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న యువనేత గడ్డం పురుషోత్తం రెడ్డి తోపుచర్ల గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మంగ యాదయ్య పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.5వేల నగదు ఆర్థిక సహాయం అందజేయగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి మరో రూ.3వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గమిని నిరంజన్, నాయకులు కట్టా శ్రీనివాసరెడ్డి, వల్లపుదాస్ జనార్ధన్, దావీదు, జాకోబు, వేముల రమేష్, ఉగ్గం రామకృష్ణ, రాచూరి యాదగిరి, జోజి, మంగ జానయ్య, కనకయ్య, పగిళ్ల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



# సెల్లార్‌లో టీ టైం నిర్వహణ

### -సెల్లార్‌లో ఉండాల్సిన వాహనాలు రోడ్డుపైన
### -తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
### -నిబంధనలు పాటించని బిల్డింగ్ యజమాని

*మహబూబాబాద్,జూలై24,ప్రభాతవార్త*

రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్న మహబూబాబాద్ జిల్లాకేంద్రంగా ఏర్పాటు కావడంతో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య పెరుగుతుంది. ఈ సమస్య చాలదన్నట్లు పట్టణంలోని బిల్డింగ్ యజమానులు సెల్లార్‌లు ఏర్పాటు చేసుకొని అందులో కూడా గదులు నిర్మించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అద్దెకు ఇస్తున్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్దారు కార్యాలయ సమీపంలో ఉన్న బిల్డింగ్ యజమాని మొదటి ఫ్లోర్‌లో ఎస్‌బిఐ బ్యాంకుకు అద్దెకు ఇచ్చి మిగిలిన ఫ్లోర్‌లలో ఇతర ప్రైవేట్ సంస్థలకు ఇచ్చారు. అయితే వీటన్నింటికి వాహనాలు నిలుపడానికి సెల్లార్ ఏర్పాటు చేశారు. కాని ఆ సెల్లార్‌లో కూడా ఒక గదిని ఏర్పాటు చేసి టీ టైంకు అద్దెకు ఇచ్చారు. దీంతో సెల్లార్‌లో ఉండాల్సిన వాహనాలన్ని రోడ్డుపై పెట్టడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుంది. బిల్డింగ్‌లో ఉన్న బ్యాంకుకు, ఇతర ప్రైవేట్ సంస్థలకు వచ్చే ఉద్యోగుల, ఖాతాదారుల వాహనాలు నిలుపడానికి స్థలం లేకపోవడంతో రోడ్డుపైనే పెట్టడంతో అదికాస్తా ప్రధాన రహదారి కావడంతో వచ్చిపోయే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిల్డింగ్ యజమాని డబ్బులకు ఆశపడి వాహనాల పార్కింగ్‌కు ఉండాల్సిన సెల్లార్‌ను కూడా కిరాయికి ఇవ్వడం ఎంటని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాకేంద్రానికి నడిబొడ్డున ఉండడంతో తహశీల్దారు కార్యాలయానికి వెళ్లాలన్నా, పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాలన్నా, కోర్టుకు వెళ్లాలన్నా తొర్రూరు బస్టాండ్‌కు వెళ్లాలన్నా ఇదే ప్రధాన రహదారి కావడంతో నిత్యం అనేక వాహనాలు ఆ దారి గుండా వెళ్లాల్సి ఉండడంతో వాహనదారులతో పాటు వృద్దులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.




అదేవిధంగా చుట్టూప్రక్కల పలు ఆసుపత్రులు ఉండడంతో ఆసుపత్రికి వచ్చే పెషంట్‌లు సైతం ట్రాఫిక్ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని రోడ్డుకు అడ్డంగా బిల్డింగ్‌కు ఎదురుగా ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లు ఉండడంతో వారు ఆసుపత్రికి చేరుకునే లోపే ప్రాణాలు పోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబందిత అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ నిబందనలకు విరుద్ధంగా సెల్లార్‌లో ఉన్న షాపులను తొలగించి వాహనాల పార్కింగ్‌కు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

**-మున్సిపల్ కమిషనర్ వివరణ:**

బిల్డింగ్ సెల్లార్‌లో గదులు కట్టుకోవడానికి తాము ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని సెల్లార్‌ను కేవలం వాహనాల పార్కింగ్‌కు మాత్రమే ఉపయోగించాలన్నారు. ఇప్పటి వరకు మా దృష్టికి రాలేదని తెలిపారు.

# పెద్దాసుపత్రి గేట్ మూసివేతలో మతలబు ఏమిటీ ?

### ఎంట్రీ, ఎగ్జిట్ ఒకటే కావడంతో రోగుల ఇబ్బందులు
### మేయిన్ గేట్ మూసివేతపై సూపరిండెంట్ పాత్ర ఎంత?
### రోగుల ఇబ్బందులు పట్టించుకోని ఆసుపత్రి సూపరిండెంట్
### జిల్లా ఆసుపత్రి గేట్ మూసివేతపై పలువురి అనుమానాలు
### ఆసుపత్రి టాయిలెట్స్‌లో రన్నింగ్ వాటర్ లేక కంపు వాసన
### ఆసుపత్రి వ్యవహారం పై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలి

*ములుగు, జూలై 23, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రికి వచ్చి పోయే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు నిర్మించిన ఎంట్రీ, ఎగ్జిట్ గేట్‌లలో ఓ అధికారి కారణంగా ఎంట్రీ మూసివేతకు గురైంది. జిల్లా ఆసుపత్రి ప్రవేశం గేటును మూడు నెలలు గా మూసి వేయడం జరిగింది. దీనితో ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎంట్రీ, ఎగ్జిట్ ఒకటే కావడంతో అనారోగ్యంతో వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన ఆసుపత్రి సూపరిండెంట్ వ్యవహారం పట్ల పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. రోగులు ఆసుపత్రికి వచ్చి పోయేందుకు ఆసుపత్రి నిర్మాణ సమయంలో ప్రధాన ప్రవేశ ద్వారం గుండా బయటకు, లోపలకు సజావుగా వెళ్లేందుకు ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లు ఏర్పాటు చేశారు. అయితే ఆసుపత్రిలోకి ప్రవేశించే ఎంట్రీ ద్వారం గేటు మూసి వేశారు. వర్షా కాలం ప్రారంభం నుండి సీజనల్ వ్యాధులు అధికమవుతుండటం, ప్రమాదాల బారిన పడిన వారిని, గర్భిణీ స్త్రీలను ప్రసూతి కోసం ఆసుపత్రికి అంబులెన్స్‌ల తో పాటు వివిధ రకాల వాహనాలలో చికిత్స నిమిత్తం ములుగు ఆసుపత్రికి అధిక సంఖ్యలో వస్తున్నారు. ఎంట్రీ మూసి ఉండటం, ఎగ్జిట్ ద్వారం తెరిచి ఉంచడంతో ఒకటే మార్గం గుండా అంబులెన్స్‌లు, వివిధ రకాల వాహనాలు వస్తున్నాయి. దీనితో ఎదురెదురుగా వాహనాలు రావడంతో ఎమర్జెన్సీ పేషంట్లకు చికిత్స నిమిత్తం ఆసుపత్రిలోకి వచ్చే అంబులెన్స్‌లు, మిగతా వాహనాలు కొద్ది సేపు నిలిచి, ఎదురుగా వచ్చిన వాహనాలు పోయిన తర్వాతనే లోనికి వెళ్లాల్సి వస్తుంది. అత్యవసర చికిత్స కోసం వచ్చే రోగులకు ఒక్కొక్క నిమిషం ఎంతో విలువైనది కావడం, ఏ కొద్ది ఆలస్యం జరిగినా ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొంటుంది. అలాగే ఎగ్జిట్ గేటు సమీపంలోనే ద్విచక్ర వాహనాలతో పాటు వివిధ రకాల వాహనాలు పార్కింగ్ చేసి గంటలు, గంటలు ఉన్నా పట్టించుకునే వారే లేరు. ఎక్కడపడితే అక్కడ పార్క్ చేసే వాహనాల కారణంగా వచ్చి పోయే వాహనాలకు మరింత అంతరాయం ఏర్పడుతుంది. ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రి నిర్వహణలో ఎంతో నిబద్ధతతో వ్యవహరించాల్సిన ఆసుపత్రి సూపరిండెంట్ పట్టించుకోవడం లేదనే విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. గత కొద్ది నెలల క్రితం అత్యవసర చికిత్సకు వచ్చిన రోగి విషయంలో ఆయన వ్యవహారం పట్ల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు రవిచందర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తడం అప్పట్లో జిల్లా లోనే చర్చనీయాంశమైంది. ఇటీవల బిఆర్‌ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ ఆసుపత్రిని సందర్శించి పారిశుద్ధ్య చర్యలపై పత్రికా ముఖంగా విమర్శించారు. అయినా జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ పనితీరు మారడం లేదని పలువురు పేర్కొంటు న్నారు. జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగుల సౌకర్యం కోసం ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాల్సిన అధికారి కొంత మందితో లాలూచి పడి వారితో కుమ్మక్కయి అక్రమాలకు పాల్ప డుతున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందులో భాగంగానే ములుగు జిల్లా ఆసుపత్రి ప్రధాన గేటు ముసివేయడం లో సూపరిండెంట్ పాత్ర పై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఆసుపత్రిలో ఎక్కడ చూసిన గ్లూకోస్ బాటిల్స్‌కు చెందిన పెట్టెలు కుప్పలు తెప్పలుగా పడి ఉన్నాయి. వాటిని ఫార్మసీ స్టోర్ రూంలో ఉంచాల్సి ఉండగా పట్టించుకున్న పాపాన పోలేదు. అసుపత్రిలో మంచి నీటిని శుద్ధి చేసి రోగులకు అందించే వాటర్ ప్లాంట్ గదిలో ఓ మూలన చెత్తా చెదారంతో పాటు వెస్టర్న్ టాయిలెట్స్‌కు సంబంధించిన బేసిన్‌లు ఉండటంతో అపరిశుభ్రంగా ఉంది. ములుగు జిల్లా ఆసుపత్రి పై కలెక్టర్ దివాకర టి.ఎస్ దృష్టి పెట్టి ఆసుపత్రిలో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలి

*దుగ్గొండి, జూలై 24, ప్రభాతవార్త*

రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలని జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని మహ్మదాపురం, నాచినపల్లి, తిమ్మంపేట, తొగర్రాయి, దుగ్గొండి గ్రామాల్లో బుదవారం ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం ఎరువుల విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అన్ని రకాల ఎరు వులను ఉండేవిధంగా చేయాలన్నారు. స్టాకు గదులను పరిశీలించారు. ఇంకా ఎరువు ఎంత అవసరం ఉంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్య క్రమంలో సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు, సీవోలు బిక్షపతి, సోమ ఓంకార్, రమేష్, సిబ్బంది, సుధాకర్, చొప్పరి రజిని కుమార్‌లు పాల్గొన్నారు.



# ఆయిల్‌ఫామ్ సాగు లక్ష్యాలు సాధించాలి

### -జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అభిమన్యుడు

*మహబూబాబాద్,జూలై24,ప్రభాతవార్త*



రైతులు పంటమార్పిడి చేసి ఆయిల్‌ఫామ్ సాగు చేసి లక్ష్యాలు సాదించే దిశగా కృషిచేయాలని జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశాల మేరకు ఆయిల్‌ఫామ్ సాగు ప్రగతిపై తొర్రూరు డివిజన్‌లోని హరిపిరాల ఆయిల్‌ఫామ్ నర్సరీలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగు చేస్తున్న రైతులు ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారన్నారు. వారి విజయగాధల స్ఫూర్తితో అర్హులైన రైతులను రిజిస్ట్రేషన్ చేసి ఆయిల్‌ఫామ్ సాగు పథకం అమలయ్యే విధంగా చూడాలని కోరారు. పంటమార్పిడి చేసి ఆయిల్‌ఫామ్ సాగుచేస్తూ అంతర పంటలు సాగుచేసి రైతులు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లా ఉద్యానవన పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న, అధికారులు రాకేష్, అనిత, మురళిమోహన్, రామకృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# లింగనిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు

మొదటి పేజి తరువాయి



లింగనిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా ధరఖాస్తు చేసుకున్న స్కానింగ్ సెంటర్లు, ఇమేజింగ్ సెంటర్లు ప్రభుత్వ నియమనిబందనల ప్రకారం కమిటీ సభ్యుల పరిశీలన తనిఖీ అనంతరం మంజూరు చేయాల న్నారు. ఆయా సెంటర్లలో అర్హత కలిగిన రేడియాలజిస్ట్‌లు, లేడి అటెండెన్స్, విశ్రాంతి ప్రదేశం, టాయిలెట్స్, త్రాగునీరు తదితర సౌకర్యాలు ప్రభుత్వం సూచించిన చెక్‌లిస్ట్ ప్రకారం ఉన్న తర్వాతనే అనుమతులు ఇవ్వా లన్నారు. పట్టణంలో ఉన్న 32స్కానింగ్ సెంటర్లను కమిటీ సభ్యులు తరు చుగా తనిఖీ నిర్వహిస్తూ ఓపి నమోదు వివరాలను తెలుసుకోవాలన్నారు. జిల్లాలోని నాలుగు పురపాలక సంఘాలు, ఏజెన్సీలు అన్ని మండలాల్లో ప్రజలకు అవగాహన కలిగేవిధంగా కళాజాతుల ద్వారా పెయింటింగ్స్, వాల్ పోస్టర్‌లతో ప్రచారం నిర్వహించాలని అంగన్వాడి, ఆశా కార్యకర్తలకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించే విధంగా సంబందిత సిబ్బంది చర్యలు తీసు కోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాస్థాయి కమిటీ సభ్యులు, వైద్యఆరోగ్య, పోలీస్, రెవెన్యూ శాఖలు స్కానింగ్‌సెంటర్లో నిర్వహణపై నిఘా పెట్టి సమ న్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ లేనిన్‌వత్సవ్‌టోప్పో, జిల్లా వైద్యాధికారి కళావతిబాయి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ బిందు, ఆర్డీవోలు నర్సింహరావు, అలివేలు, పోలీస్, న్యాయ, వైద్య సంబందిత సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన వికలాంగులు బస్‌పాస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

*దుగ్గొండి, జూలై 24, ప్రభాతవార్త*

అర్హులైన వికలాంగులు కన్సీజన్ బస్‌పాస్‌ను సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసన్నలక్ష్మి అన్నారు. మండలంలోని మైసంపల్లి గ్రామంలో బుదవారం నర్సంపేట డిపో ఆధ్వర్యంలో వికలాంగులకు బస్‌పాస్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వికలాంగుడు బస్‌పాస్‌లను తీసుకోవాలన్నారు. వికలాంగులు కన్సీజన్ బస్‌పాస్ కోసం సదరన్ సర్టిఫికెట్ ఆధార్‌కార్డు రెండు పాస్‌ఫోటోలను తీసుకొని రావాలన్నారు. వికలాంగులు ప్రతి ఒక్కరు ఈ బస్‌పాస్‌ను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భవాణి, బస్‌పాస్ ఇంచార్జి సముద్రాల రవీందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి






## ః జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్

**హాలియా, ప్రభాతవార్త. జులై 24ః**

పోలీస్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవర్ అన్నారు. బుధవారం నాగార్జునసాగర్ విజయపూరి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు, పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థితిగతుల గురించి విజయపూరి సర్కిల్ సీఐ బీసన్న, ఎస్.ఐ. సంపత్‌గౌడ్‌లను అడిగి తెలుసు కున్నారు. ఈసందర్భంగా రిసెప్షన్, స్టేషన్ రైటర్, లాక్‌అఫ్, ఎస్‌హెచ్‌వో రూమ్ తదితర ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తూ, బాధితులకు తగు న్యాయం జరిగేలా పని చేయాలని సిబ్బందిని అదేశించారు. హైవే వెంట దొంగనాలు జరగకుండా, పగలు, రాత్రి పెట్రోలింగ్ నిర్వహించానలి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు, వ్యాపార సముదాయాల నిర్వహాకులకు అవగాహన పెంచాలన్నారు. నాగార్జునసాగర్ రెండు రాష్ట్రాలకు సరిహద్దులో అక్రమ గంజాయి రవాణా జరగకుండా అనునిత్యం నిఘా ఏర్పాటు చేసి నిత్యం తనిఖీలు నిర్వహించాలన్నారు.

**మీట్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి విశేష స్పందనః**

నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీట్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో విశేష స్పందన వచ్చింది. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఫిర్యాదుదారులతో తమ సమస్యల పట్ల నేరుగా మాట్లాడి, పరిశీలించి సత్వర పరిష్కారం చేస్తాననిన హామీ ఇచ్చారు. మారుమూల గ్రామాల్లోని ప్రజలు జిల్లా కేంద్రానికి రాలేక ఇబ్బందులు పడుతున్నారని దీని కొరకు ప్రజల వద్దకు స్వయంగా వెళ్లి వారి సమస్యలను పరిష్కరించుటయే ధ్యేయంగా ఈయొక్క ప్రొగ్రాం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇక నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రతి వారానికి ఒకసారి మండల పోలీస్ స్టేషన్‌లో మీట్ యువర్ ఎస్పీ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కొరకుకృషి చేస్తామని, ఈయొక్క అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని అయన ఫిర్యాదుదారులను కోరారు. కార్య క్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు, విజయపూరి సర్కిల్ సీఐ బీసన్న,ఎస్.ఐ. సంపత్‌గౌడ్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా భువనగిరి ఎంపి చామల జన్మదిన వేడుకలు

**కట్టంగూర్, జూలై 24,ప్రభాతవార్త**



భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్‌లు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు గట్టిగొర్ల సత్తయ్య, అయితగోని ఝాన్సీనర్సింహగౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్యగౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి శివ, మర్రి రాజరత్నం, కానుగు లింగయ్యగౌడ్, కుంభం అనిల్ రెడ్డి, సోమగాని రామకృష్ణగౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి, గోశిక అంజన్‌కుమార్, ముక్కాముల శేఖర్, నమ్ముల సత్యనారాయణ, గుండు శేఖర్, చెరుక సైదులు, గాదగోని వెంకన్నగౌడ్, కోమటి దశరథ,ఊట్కూరు శ్రీను, కాపుగంటి, గోపి పొడిచేటి శ్రీకాంత్, కానుగు శ్రీను, ఐతగోని మల్లి ఖార్జున్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండారు ఆనంద్, పట్టణ అధ్యక్షుడు కాపుగోంటి గోపి,రెడ్డిపల్లి నాగరాజు, మైనం అంబేద్కర్, మేడి విజయ్, జున్ను,బొమ్మగాని మహేష్, మాతంగి ప్రశాంత్, గోగికార్ చంద్రశేఖర్, తరుణ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అండగా బిఎస్‌పి

## తక్షణమే స్మీతాసభర్వాల్ క్షమాపణచెప్పాలి

**కట్టంగూర్, జూలై 24,ప్రభాతవార్త**



దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యాలు చేసిన ఐఎఎస్ అధికారిణి స్మీతా సభర్వాల్ తక్షణమే క్షమాపణ చెప్పాలని బిఎస్‌పి జిల్లా నాయకులు కత్తుల కాన్షీరామ్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం కట్టంగూర్‌లో ఒక ప్రకటన విడుదల చేస్తూ ఒక ఐఎఎస్ హోదాలో ఉండి వికలాంగులపై అనుచితంగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమన్నారు. ఆల్‌ఇండియాలో ర్యాంకు సాధించినంతమాత్రను ఇలా అహంకారపూరితంగా మాట్లాడటం తగదన్నారు. బాలలత వంటి వారు ఎంతో ఉన్నతంగా చదివి దివ్యాంగులకు అండగా ఉంటున్నారని కొనియాడారు. ప్రభుత్వం తక్షణమే స్మీతా సభర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దివ్యాంగులను కించపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి

## -మండల అద్యక్షులు గడ్డం నాగార్జున

**పెద్దఅడిశర్లపల్లి,జూలై,24ప్రభాతవార్త:**



దివ్యాంగుల మనోభావాలు కించపరిచే విధంగా వాఖ్యలు చేసిన ఐఎఎస్ అధికారి స్మితా సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలని గుడిపల్లి పోలీసు స్టేషన్‌లో బుదవారం నాడు దివ్యాంగుల మండల అద్యక్షులు గడ్డం నాగార్జున,సభ్యులు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్స్‌లో దివ్యాంగులకు రిజర్వేషన్ అవసరమా అని చదువుకోని వారంతా దివ్యాంగులతో సమానమని చులకనగా వ్యాఖ్యాని ంచిన ఐఏఎస్ అధికారి స్మితాసబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు,వికలాంగుల చట్టం 2016 ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు,కేంద్ర ప్రభుత్వ సర్వీసులో వికలాంగులకు ఎందుకు రిజర్వేషన్ ఇవ్వాలని ట్విట్టర్ వేధికగా ప్రశ్నించడం ఆమె అవివేకానికి నిదర ్శనమన్నారు,కేంద్ర ప్రభుత్వ సర్వీసు ఉద్యోగ నియామకాలలో వికాలంగుల రిజర్వేషన్ అమలు చేయాలని కోర్టు తీర్పులు ఉన్నాయనే విషయం తెలియకుండా ఐఏఎస్ ఎలా అయ్యారని వారు విమర్శించారు, ప్రతిభ ఎవరి సొత్తు కాదని వికలాంగుల మనోభావాలు దెబ్బతినేలా ప్రవ ర్తించిన స్మితా సబర్వాల్ వెంటనే వికలాంగులకు క్షమాపణ చెప్పాలన్నారు, అంగవైకల్యం కలిగిన అనేక మంది అద్బుతాలు సృష్టిస్తున్న విషయము గుర్తించుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో వంగాల కృష్ణరెడ్డి,అంజి,శైలాజ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మండలంలో కేటిఆర్ జన్మదిన వేడుకలు

**పెద్దఅడిశర్లపల్లి,జూలై,24ప్రభాతవార్త:**



పిఏపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు యెల్గూరి వల్లపురెడ్డి అద్వర్యంలో మాజీ మంత్రి,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ జన్మదిన వేడుకలను మండలంలో పార్టీ కార్యకర్తలు బుదవారం నాడు ఘనంగా జరుపుకున్నారు,ఈ సందర్భంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేసి సంబరాలు చేసుకున్నారు,భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు, ఈ కార్యక్రమంలో మునగాల అంజిరెడ్డి,మాద సూదాకర్‌గౌడ్, బొడ్డుపల్లి మహేందర్,వంగాల కృష్ణరెడ్డి,రవినాయక్,దేపావత్ నరేందర్, రామవదత్ దామోదార్, రాయనబోయిన శ్రీను,అనిల్‌కుమార్, రవి, పృద్విరాజ్, మణిపాల్, కొండల్, నరేష్, నాగబాబు, శ్రీనివాస్‌చారి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల మండల అద్యక్షున్ని ఎన్నిక

## -శిరసువాడ హరిప్రసాద్

**పెద్దఅడిశర్లపల్లి,జూలై,24ప్రభాతవార్త:**



పిఏపల్లి మండల జాతీయ మానవ హక్కుల మండల అద్యక్షులుగా మండల కే ంద్రన్నికి చెందిన శిరసువాడ హరిప్రసాదును ఆ కమిటి రాష్ట్ర అద్యక్షులు ఆర్.బి రాథోడ్,ప్రదాన కార్యదర్శి సయ్యద్ గౌస్,జిల్లా అద్యక్షులు బిక్షమయ్యల చేతుల మీదగా బుదవారం నాడు నియమాక పత్రాన్ని అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడతూ జాతీయ మానవ హకు ్కల విభాగం ద్వారా ప్రజలకు సేవ చేయాలని వారు అన్నారు,నాపై నమ్మకంతో మండల జాతీయ మానవ హకు ్కల విభాగం అద్యక్షులుగా నియమించిన రాష్ట్ర అద్యక్షులు రాథోడ్,సయ్యద్‌గౌస్, జిల్లా అద్యక్షుల బిక్షమయ్యలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియచేశారు.

# బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జన్మదిన వేడుకలు

**చందంపేట,24జూలై,ప్రభాతవార్త:**



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజి మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ మండల నాయకులు అందుగుల సైదులు ఆధ్వర్యంలో బుధవారం పోలెపల్లి ఎక్స్‌రోడ్‌లో ఘనంగా నిర్వహించారు.యువతకు మార్గనిర్దేశకులు మాజి మంత్రి కెటిఆర్ అభివృద్ధిలో రాష్ట్రానికి వన్నె తెస్తూ దేశంలో అగ్రస్థానంలో రాష్ట్ర తెలంగాణ ఐటికె బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటూ యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న కెటిఆర్ చిరకాలం ప్రజా సేవలో కొనసాగాలని బిఆర్ఎస్ మండల నాయకులు అందుగుల సైదులు అన్నారు.పోలెపల్లి ఎక్స్‌రోడ్‌లో మాజి మంత్రి కెటిఆర్ జన్మదినాన్ని పురస్క రించుకొని కేట్ కట్ చేశారు.అనంతరంసైదులు మాట్లాడుతూ ప్రజలందరి ఆశీర్వాదంతో కెటిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్థిల్లాలనిఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎస్సీ సెల్ చందంపేట మండల అధ్యక్షులు తరి గోవర్ధన్,మాజి సర్పంచ్ సల్వాది పెద్దులు, నాగిళ్ల రాఘు వేందర్, గోపినాగరాజు, రాంబాబు, ప్రవీణ్‌కుమార్, నరసింహ, శ్రీను,లక్ష్మయ్య,నవీన్,ఈశ్వర్,నాగయ్య,మధు,తదితరులు పాల్గొన్నారు.